# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 101 పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం- 13 - ఏప్రిల్ - 2025

## బీఆర్ఎస్ నేతకు పరువునష్టం దావా నోటీసులు




- గ్రూప్ 1 ఫలితాలకు సంబంధించి బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువు నష్టం దావా నోటీసులు జారీ చేసింది.
- వారంలోపు సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొంది.
- వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని టీజీపీఎస్సీ డిమాండ్ చేసింది.
- టీజీపీఎస్సీ ద్వారా తెలుగు మీడియాను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు.

### అన్యాయాన్ని ప్రశ్నిస్తే పరువు నష్టం దావా వేస్తారా?

# కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ధ్వజం

**గ్రూప్-1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి పరువునష్టం దావా నోటీసులు ఇవ్వడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు స్పందించారు.**

**రాకేశ్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.**




హైదరాబాద్ : గ్రూప్-1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి పరువునష్టం దావా నోటీసులు ఇవ్వడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు స్పందించారు. రాకేశ్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గ్రూప్-1 అభ్యర్థుల తరపున అన్యాయాన్ని ప్రశ్నిస్తే పరువు నష్టం దావా వేస్తారా అని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అంటూనే నియంతృత్వ పాలనను కొనసాగిస్తారా? క్రిమినల్ కేసులు అంటూ బెదిరిస్తారా? అని నిలదీశారు. ఆరోపణలు వస్తే, వాస్తవాలు బయట పెట్టాల్సింది పోయి, నిరంకుశంగా వ్యవహరించడం దుర్మార్గమని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని, ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భయపడబోరని హెచ్చరించారు. న్యాయపరంగా ఇలాంటి అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. టీజీపీఎస్సీ పరువు నష్టం దావా నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి స్పందించారు. జైల్లో బంధిస్తే జైలు గోడల మీద మిగతా..2లో

## కేటీఆర్ కు డీకే అరుణ సవాల్




- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో ఓ బీజేపీ ఎంపీకి సంబంధం ఉందన్న కేటీఆర్
- దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలని కేటీఆర్ కు డీకే అరుణ సవాల్
- రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒకటేనని విమర్శ


హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో వేడి పుట్టిస్తోంది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓ బీజేపీ ఎంపీకి కూడా ఈ వ్యవహారంతో

- నేడు ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్
- ఫస్టియర్ లో 70 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్ లో 83 శాతం ఉత్తీర్ణత
- ప్రభుత్వ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్న సీఎం చంద్రబాబు
- ఇంటర్ ఉత్తీర్ణులందరికీ హార్థిక శుభాభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు.

### ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీలు

# సత్తా చాటాయి


"ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఉత్తీర్ణత




అమరావతి : ఏపీలో ఇవాళ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎంతో నిరాడంబరంగా, చెప్పిన సమయానికే ఇంటర్ ఫలితాలను వెలువరించారు. ఫస్టియర్ విద్యార్థుల్లో 70 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, సెకండియర్ విద్యార్థుల్లో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు.

### వైసీపీకి షాక్... నిడదవోలు

# మున్సిపాలిటీ జనసేన కైవసం



**నిడదవోలు మున్సిపాలిటీలో మొత్తం 28 మంది కౌన్సిలర్లు**


**వైసీపీకి 27 మంది కౌన్సిలర్లు**

**జనసేనలో చేరిన 14 మంది వైసీపీ కౌన్సిలర్లు**

అమరావతి : ఏపీలో ఇప్పటికే పలు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు వైసీపీ చేజారాయి. తాజాగా ఆ పార్టీకి మరో షాక్ తగిలింది. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీని జనసేన కైవసం చేసుకుంది. నిడదవోలు మున్సిపాలిటీలో మొత్తం 28 మంది కౌన్సిలర్లు ఉండగా... వీరిలో 27 మంది వైసీపీ, ఒక టీడీపీ కౌన్సిలర్ ఉండేవారు. వైసీపీకి చెందిన కౌన్సిలర్లలో 14 మంది జనసేనలో చేరారు. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన వశమయింది. నిడదవోలు మున్సిపాలిటీ కూడా చేజారి పోవడంతో వైసీపీ శ్రేణులు డీలా పడిపోయాయి.

### వారికి కీలక బాధ్యతలు అప్పగిస్తాం..

## మంత్రి నారాయణ కీలక ప్రకటన




- డ్రైయిన్ల పూడిక తీత పనులు వెంటనే ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ ఆదేశించారు.
- తాను కూడా మున్సిపాలిటీల్లో ఉదయమే ఆకస్మిక తనిఖీలు చేస్తానని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.
- తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి నారాయణ అన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసు: రూ.700 కోట్ల ఆస్తుల

- నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం
- ఢిల్లీ, ముంబై, లక్నోలలోని ఆస్తులు జప్తునకు రంగం సిద్ధం
- నకిలీ వ్యవహారాలు, అద్దెల ద్వారా అక్రమంగా సంపాదించారని ఈడీ ఆరోపణ
- రూ.700 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు ప్రారంభించింది.
- తాజాగా... ఢిల్లీ, ముంబై, లక్నో నగరాల్లో ఉన్న ఏజేఎల్ ఆస్తులను ఈడీ గుర్తించింది.


# స్వాధీనానికి ఈడీ రెడీ




నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.700 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు ప్రారంభించింది. నేషనల్ హెరాల్డ్‌ను ప్రచురించే ఏజేఎల్ సంస్థను యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలు చేసింది.

### ఏపీలో ప్రధాని మోదీ పర్యటన

### - రాజధాని పనులు పునఃప్రారంభం,




- మోదీ రాకతో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్న సీఆర్డీఏ అధికారులు
- ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం పలువురు అధికారులకు బాధ్యతలు
- వేదికపై నుంచి రూ.లక్ష కోట్ల విలువైన పనుల ప్రారంభంతో పాటు పెట్టుబడులకు శ్రీకారం చుట్టనున్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసు: రూ.700 కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఈడీ రెడీ

మొదటి పేజి తరువాయి

ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు 38 శాతం చొప్పున వాటా ఉంది. తాజాగా... ఢిల్లీ, ముంబై, లక్నో నగరాల్లో ఉన్న ఏజేఎల్ ఆస్తులను ఈడీ గుర్తించింది. వాటిని స్వాధీనం చేసుకునేందుకు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద చర్యలు చేపట్టింది. జప్తు చేయనున్న ఆస్తుల్లో ఢిల్లీలోని హెరాల్డ్ హౌస్ కూడా ఉంది. గతంలోనే ఈ ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. అయితే, ఇప్పుడు వాటిని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమైంది. యంగ్ ఇండియన్ సంస్థ ఏజేఎల్ ఆస్తులను ఉపయోగించి రూ.18 కోట్ల నకిలీ విరాళాలు, రూ.38 కోట్ల నకిలీ అద్దెలు, రూ.29 కోట్ల నకిలీ ప్రకటనల ద్వారా అక్రమంగా డబ్బు సంపాదించిందని ఈడీ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ జరిగిందని ఈడీ దాదాపు నిర్ధారణకు వచ్చింది. అందుకే పీఎంఎల్ఏ కింద ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది.

## వారికి కీలక బాధ్యతలు అప్పగిస్తాం.. మంత్రి నారాయణ కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి

అమరావతి: ఏపీలోని మున్సిపల్ కమిషనర్లతో ఇవాళ(శనివారం) మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, రీజినల్ డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్లు ఉదయం 6 గంటల నుంచే కచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటన చేయాలని ఆదేశించారు. పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి నారాయణ అన్నారు. డ్రైయిన్లు పూడిక తీత వెంటనే ప్రారంభించాలని మంత్రి నారాయణ ఆదేశించారు. తాను కూడా మున్సిపాలిటీల్లో ఉదయమే ఆకస్మిక తనిఖీలు చేస్తానని స్పష్టం చేశారు. మెరుగైన పారిశుధ్యం కోసం అవసరమైన స్వీపింగ్ మెషీన్లు,ఇతర యంత్రాలను కొత్తగా కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఆరోగ్య కారణాలతో క్షేత్ర స్థాయి పర్యటన చేయలేని అధికారులకు డైరెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు అప్పగిస్తామని అన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేయాల్సిన బాధ్యత ఉందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీలు సత్తా చాటాయి: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఈసారి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులందరికీ హార్దిక శుభాభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు. "ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు ఫస్టియర్ లో 47 శాతం, సెకండియర్ లో 69 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఫస్టియర్ లో 11 శాతం, సెకండియర్ లో 9 శాతం పెరుగుదల నమోదైంది. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌ల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, కేంద్రీకృత మూల్యాంకనం, పర్యవేక్షణ, నూతన సమయపాలన, 100 రోజుల సక్సెస్ కార్యక్రమం, తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, సంరక్షకుల వ్యవస్థ... ఇలా విద్యా రంగంలో మేము ప్రవేశపెట్టిన సంస్కరణలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ్డాయి" అని చంద్రబాబు వివరించారు.

## కేటీఆర్ కు డీకే అరుణ సవాల్

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో కేటీఆర్ పై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ విమర్శలు గుప్పించారు. విజయవాడలో డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్ కు దమ్ముంటే ఆ బీజేపీ ఎంపీ పేరు చెప్పాలని సవాల్ విసిరారు. ఆ ఎంపీ ఎవరో చెప్పకుండా... ఓ ఎంపీ అంటూ గాలి మాటలు మాట్లాడితే సరిపోదని అన్నారు. దక్షిణాదిపై బీజేపీ ఫోకస్ పెట్టిందని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో ఎనిమిది మంది ఎంపీలు గెలిచామని చెప్పారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఉందని అన్నారు. ఏపీలో మళ్లీ ఎన్డీయే అధికారంలోకి వస్తుందని... తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగా అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒకటేనని... అందుకే తమిళనాడు సీఎం స్టాలిన్ చెన్నైలో నిర్వహించిన సమావేశానికి వెళ్లారని చెప్పారు. తమిళనాడులో స్టాలిన్, ఆయన కొడుకు ఉదయనిధి మాత్రమే అధికారంలో ఉండాలని అనుకుంటున్నారని విమర్శించారు.

## అన్యాయాన్ని ప్రశ్నిస్తే పరువు నష్టం దావా వేస్తారా? కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ధ్వజం

మొదటి పేజి తరువాయి

నా రాజు తరతరాల బూజు అని ధిక్కార స్వరాన్ని వినిపించిన కవి దాశరథి పుట్టిన ఓరుగల్లు నేల పై పుట్టిన బిడ్డనని తెలిపారు. ఇలాంటి నోటీసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. అన్యాయాన్ని ఎదిరించడమే నేరమైతే ఆ నేరం మళ్లీ మళ్లీ చేస్తానని తెలిపారు. గ్రూప్ 1 పరీక్షలో జరిగిన అవకతవలపై ప్రభుత్వాన్ని, టీజీపీఎస్సీని సహేతుకంగా ప్రశ్నించినందుకు తనపై పరువునష్టం దావా వేశారని ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు. ప్రశ్నిస్తేనే పరువు పోతే మరి, మీవల్ల జరిగిన అవకతవకల వల్ల జీవితాలను కోల్పోతున్న నిరుద్యోగులు ఏం చేయాలని ప్రశ్నించారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గతంలో ఇదే టీఎస్‌పీఎస్సీపై రోడ్డెక్కి మరీ ఎన్నో విమర్శలు చేశారని గుర్తుచేశారు. మరి అప్పుడెందుకు నోటీసులు ఇవ్వలేదని ఆయన నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీకి, నాయకత్వానికి కేసులు కొత్త కాదని, పోరాటం కొత్త కాదని తెలిపారు. ఆ స్ఫూర్తితోనే విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన కొట్లాడతామని పేర్కొన్నారు. మీ ఇజ్జత్ దావాకు ఇగురంగానే త్వరలోనే సమాధానం ఇస్తానని స్పష్టం చేశారు.

## రికార్డు స్థాయికి చేరిన పసిడి ధర..

అమెరికా–చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది. శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బాంబే బులియన్ అసోసియేషన్ సభ్యుడు, ఆభరణాల వ్యాపారి సంజయ్ కొఠారి మాట్లాడుతూ బంగారం ధర రికార్డు స్థాయిలో ఉందన్నారు. దాంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. కష్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుందని చెప్పారు.



బాంబే బులియన్ అసోసియేషన్ జాతీయ ప్రతినిధి కుమార్ జైన్ మాట్లాడుతూ.. ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా –చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీవల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది. రాబోయే రోజుల్లోనూ పసిడి, వెండి ధరలు సైతం పెరగడం ఖాయమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నారు. అనిశ్చితి వాతావరణంలో భౌతికంగా బంగారం కొనుగోలు చేయకుండా.. సురక్షితమైన పెట్టుబడుల్లో ఒకటైన గోల్డ్ ఈటీఎఫ్ ద్వారా పెట్టుబడులను ఎంచుకోవచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

# బీఆర్ఎస్ నేతకు పరువునష్టం దావా నోటీసులు

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 12: బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. గ్రూప్ 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని గులాబీ నేతకు టీజీపీఎస్సీ ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని టీజీపీఎస్సీ డిమాండ్ చేసింది. వారం రోజుల్లో సమాధానం చెప్పనట్లైతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. తదుపరి టీజీపీఎస్సీపై రాకేష్ రెడ్డి ఎటువంటి ఆరోపణలు చేయొద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టద్దని ఆంక్షలు విధించింది.

### రాకేష్ రెడ్డి ఏమన్నారంటే



గ్రూప్ 1 మెయిన్స్‌లోని అన్ని పేపర్లను రీ వాల్యుయేషన్ చేయాలని, వాల్యుయేషన్‌లో జరిగిన తప్పిదాలను ప్రభుత్వం సరిద్దాలని రాకేష్ రెడ్డి ఇటీవల పెట్టిన మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. గ్రూప్ 1లో తెలుగు మీడియం అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గ్రూప్ -1 మెయిన్స్ రాసిన వారిలో 40 శాతం తెలుగు మీడియం అభ్యర్థులు ఉన్నారని.. కానీ వారిలో ఒక్కరు కూడా టాప్ ర్యాంకులో రాలేదని తెలిపారు. ఈ మెయిన్స్ పరీక్షలను 45 కేంద్రాల్లో నిర్వహిస్తే కేవలం రెండు కేంద్రాల్లోనే 72 మంది ఎలా టాప్ ర్యాంక్‌లో నిలిచారో టీజీపీఎస్సీ చెప్పాలన్నారు. టీజీపీఎస్సీ ద్వారా తెలుగు మీడియంను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు.

### ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్.. ఫీజు చెల్లింపుకు తుది గడువు ఇదే

18, 19వ కేంద్రాల్లో అవకతవలకు జరిగాయనే అనుమానం ఉందన్నారు. ఏపీపీఎస్సీలో 6 వేల పేపర్లను దిద్దేందుకు 40 రోజుల సమయం తీసుకుంటే.. ఇప్పుడు 20 వేల పేపర్లను అతి తక్కువ సమయంలో ఎలా దిద్దారని ప్రశ్నించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణే తప్పుల తడక అంటూ రాకేష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై టీజీపీఎస్సీ సీరియస్ అయ్యింది. తప్పుడు ఆరోపణలపై సమాధానం చెప్పాల్సిందే అంటూ రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది.

## ఏపీలో ప్రధాని మోదీ పర్యటన – రాజధాని పనులు పునఃప్రారంభం,

మొదటి పేజి తరువాయి

అమరావతి : రాజధానిలో ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించి సీఆర్డీఏ అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెలలో అమరావతి పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ రానున్నారు. ఈ నేపథ్యంలో సీఆర్డీఏ తరఫున పర్యవేక్షణ కోసం నోడల్ అధికారిగా అదనపు కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్‌ను నియమించారు. పర్యటనకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను వేగంగా చేయడంతో పాటు ప్రధాని, ముఖ్యమంత్రి కార్యాలయాలు, జీఏడీ, గుంటూరు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకునేందుకు నియమించారు. రూ.లక్ష కోట్ల పనులకు శ్రీకారం : ఈ నెల మూడో వారంలో ప్రధాని



పర్యటనకు రాజధానిలోని సచివాలయం వెనక వైపు ఉన్న 120 ఎకరాల ప్రాంతాన్ని ఎంపిక చేశారు. వేదికపై నుంచి రూ.లక్ష కోట్ల విలువైన పనుల ప్రారంభంతో పాటు పెట్టుబడులకు శ్రీకారం చుట్టనున్నారు. ఎటువంటి లోపం తలెత్తకుండా సీఆర్డీఏలో పలువురు అధికారులకు బాధ్యతలు అప్పగించారు. వేదిక ప్రదేశాన్ని చదును చేసే బాధ్యతలను సీఈ ధనుంజయకు, పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేసే పనిని హౌసింగ్ సీఈ శ్రీనివాసులు, శిలాఫలకాలు, పైలాన్ ఏర్పాటు బాధ్యతలను మరో సీఈ జీవీ పల్లంరాజుకు, ఏడీసీఎల్ సీఈ ప్రభాకర్‌రావుకు అప్రోచ్ రోడ్ల మరమ్మతుల పనులు అప్పగించారు

## దవాతావరణశాఖ కీలక అప్‌డేట్.. తెలంగాణలో మూడురోజులు వానలేనట..!


రాష్ట్రంలో వైపు ఎండలు దంచికొడుతున్నాయి. ఎండలు పెరుగుతుండడంతో జనం వేడికి అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక అప్‌డేట్‌ని అందించింది. తెలంగాణలో రాగల మూడురోజులు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోని అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని.. సగటున సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించిందని పేర్కొంది. పశ్చిమ రాజస్థాన్ నుంచి విదర్భ వరకు ఉన్న ద్రోణి ప్రస్తుతం పశ్చిమ రాజస్థాన్ నుంచి తూర్పు రాజస్థాన్ మీదుగా కోస్తాంధ్ర వరకు కొనసాగుతోందని, ఉపరితల ఆవర్తనం వాయువ్య మధ్యప్రదేశ్–విదర్భ మీదుగా సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఎగువ ఉపరితల ఆవర్తం నుంచి ఒక ద్రోణి ఉప హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కీం, పరిసర ప్రాంత్రాల మీదుగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. అలాగే, శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం,



ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వస్తాయని హెచ్చరించింది. 13న మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. 14న భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## విజయోత్సవ తెలంగాణ

సరిగ్గా పాతికేండ్ల క్రితం ఉమ్మడి ఏపీలో తెలంగాణది తిండికి కూడా తన్లాడే పరిస్థితి. శోకమే తప్ప, సంతోషం ఎరుగని జీవితాలు. కూడుకు కూడా నోచుకోని కటిక దరిద్రం. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పాలకులు వచ్చారు, పోయారే తప్ప తెలంగాణ బిడ్డల స్థితిని మార్చలేదు. బతుకులు భారమై, జీవచ్ఛవంలా మారి జీవి విడవడం తప్ప మరో దిక్కులేని పరిస్థితి. రెక్కాడినా డొక్కాడని బతుకులు. కష్టం చేసేందుకు ఒంట్లో సత్తువ ఉన్నా.. దున్నేందుకు భూములే లేని పరిస్థితి. ఉన్నంతలో ఎవుసం చేద్దామంటే నీళ్లు ఉండవు. చెమట చుక్కే పెట్టుబడి.. అప్పులు, ఆర్తనాదాలే రాబడి. చెట్టుకొకరు, పుట్టకొకరు లెక్కన వలస పక్షుల్లాంటి బతుకులు తెలంగాణ బిడ్డలవి. ఆకలిచావులు, ఆత్మహత్యలతో చరిత్రగర్భంలో తెలంగాణ కలిసిపోయే దిశగా సాగుతున్న సమయంలో తెలంగాణ గాథల్లో నుంచి, ప్రజల బాధల్లో నుంచి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పురుడుపోసుకుంది. తెలంగాణ ప్రజల దుస్థితిని చూసి చలించిపోయిన కేసీఆర్.. మన బతుకులు మార్చేందుకు ఉద్యమ జెండా ఎత్తుకున్నారు. ఒకవైపు ప్రజా ఉద్యమాలు.. మరోవైపు రాజకీయ ఉద్యమం చేశారు. రాజీనామాలే అస్త్రంగా, ఉప ఎన్నికలే శస్త్రంగా చేసుకొని ముందుకుసాగారు. తెలంగాణ వద్దన్న వాళ్లతోనే 'జై తెలంగాణ' అనిపించారు. మిలియన్ మార్చ్, సాగరహారంతో తెలంగాణ కాంక్షను ఢిల్లీకి తెలిసేలా చేశారు. సకలజనుల సమ్మెతో తెలంగాణ బిడ్డల సెగ ఢిల్లీ పాలకులకు తగిలేలా చేశారు. తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి 2009 నవంబర్ 29న ఆమరణ దీక్షకు పూనుకున్నారు. ఎక్కని మెట్టు.. తొక్కని కడప లేదన్నట్టు%౫% జాతీయ పార్టీలన్నింటినీ ఏకం చేశారు. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేశారు. చాలా మంది తమ లక్ష్యాన్ని ముద్దాడాక రిలాక్స్ అయిపోతారు. ఏం చేయాలో తెలియక చేరాల్సిన గమ్యాన్ని మర్చిపోతారు. కానీ, కేసీఆర్ అలా కాదు. తెలంగాణ సిద్ధించక ముందే, మలి దశ ఉద్యమం జరుగుతున్న సమయంలోనే తెలంగాణ వస్తే పరిశ్రమలు తరలిపోతాయన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ పెద్దపెద్ద టెక్ కంపెనీల సీఈవోలతో సమావేశమై తమ పారిశ్రామిక విధానాన్ని ప్రకటించారు. విద్య, వైద్యం తదితర ముఖ్యమైన రంగాల్లో ఏ విధంగా ముందుకువెళ్లాలనే విషయమై సుదీర్ఘంగా సమాలోచనలు జరిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ఆగం కాకూడదని తన ఆలోచనలకు ఆచరణరూపం ఇవ్వాలని ఉద్యమకారుడే పాలకుడి అవతారమెత్తారు. ఎన్నో పథకాలు, పనులు చేసి, స్వరాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి పరిగెత్తించి, తెలంగాణ బిడ్డలు పాలితులే కాదు, పాలకులు కూడా అని చాటిచెప్పారు. తెలంగాణ అగమైపోతదని నవ్వినోళ్ల నోళ్లు మూయించారు. పరాయి పాలనలో ఆగమై, కాటికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన తెలంగాణను అనతికాలంలోనే అభివృద్ధికి నిలయంగా మార్చారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో మారుమూల ప్రాంతాల్లోని తండాలు, గూడేలోని గల్లీ గల్లీకి సీసీ రోడ్లు వచ్చాయి. కంపచెట్ల స్థానంలో హరితహారం మొక్కలు మొలిచాయి. బడులు, గుడులు, గోపురాలు, పల్లెప్రగతి వనం లాంటి అనేక సౌకర్యాలు కేసీఆర్ కల్పించారు. ఆఖరి మజిలీ కోసం వైకుంఠధామాలు నిర్మించారు. మిషన్ భగీరథతో తెలంగాణ ఆడబిడ్డలకు నెత్తిన బిందెను మోసే భారం లేకుండా చేశారు. ఆగమైన వ్యవసాయాన్ని గాడిన పెట్టేందుకు కేసీఆర్ అనేక వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టారు. దున్నేవాడిదే భూమి అనే నినాదాన్ని నిజం చేస్తూ పోడు పట్టాలు పంచిపెట్టారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కట్టి నీళ్ల వసతి కల్పించారు. 24 గంటల ఉచిత




విద్యుత్తు సరఫరా చేశారు. రైతుబంధుతో పెట్టుబడి కష్టాలు తీర్చారు. దాంతో ఒకనాడు ఆకలితో అలమటించిన తెలంగాణలో పుట్లకు పుట్లు వడ్లు పండింది. ఆకలిచావులు లేని, ఆత్మహత్యలు లేని తెలంగాణ సాకారం అయింది. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, అంగన్వాడీలో పౌష్టికాహారం అందించడంతో గర్భిణులు, తల్లీబిడ్డల చావులు తగ్గాయి. పాలు లేక కల్లు తాగించే దుస్థితి లంబాడా తల్లులకు తప్పింది. గురుకులాలను 1000కి పెంచడంతో తెలంగాణ బిడ్డలు బడిబాట పట్టారు. టీఎస్ ఐపాస్ లాంటి విధానాలతో రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారింది. సాగు భూమి 131 లక్షల ఎకరాల నుంచి 268 లక్షల ఎకరాలకు పెరిగింది. సమైక్య పాలకుల ఏలుబడిలో 68 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 2023 నాటికి అది 3.5 కోట్ల టన్నులకు పెరిగింది. తెలంగాణ స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 2014లో 7,778 మెగావాట్లుగా ఉంటే ఇప్పుడు అది 18,567 మెగావాట్లకు ఎగబాకింది. సమైక్య పాలనలో ఆరేడు దశాబ్దాల్లో కేవలం 41 రిజర్వాయర్లు కడితే.. పదేండ్లలో వాటి సంఖ్య 157కు పెరిగింది. దాంతో తెలంగాణవ్యాప్తంగా భూగర్భ జలాలు పెరిగాయి. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్‌ను తరిమికొట్టారు. చేప పిల్లల పంపిణీతో మత్స్య సంపద, గొర్రె పిల్లల పంపిణీతో పశుసంపద పెరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ అమలు చేసిన పథకాలు కోకొల్లలు. కానీ, మార్పు అంటూ వచ్చిన కాంగ్రెస్ మాయలో పడ్డ తెలంగాణ ప్రజలు ఇప్పుడు అరిగోస పడుతున్నారు. రేవంత్ సర్కార్ వచ్చాక ఒక ఏడాదిలోనే పరిస్థితి తలకిందులైంది. అభివృద్ధి, సంక్షేమం నిలిచిపోయి ప్రజలు ఆగమవుతున్నారు. తెలంగాణ బిడ్డలు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఫుడ్ పాయిజన్లతో విద్యార్థులు దవాఖానల పాలవుతున్నారు. మూసీ, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చిన కాంగ్రెస్ సర్కార్.. ఇప్పుడు రియల్ మాఫియా కోసం మూగజీవాల గూళ్లు కూల్చుతున్నది. నీళ్లు లేక గ్రామాల్లో పంటలు ఎండుతున్నాయి. తాగునీళ్లు లేక తెలంగాణ గొంతెండుతున్నది. సరిగ్గా పాతికేండ్ల క్రితం ఉమ్మడి ఏపీలో ఉన్న పరిస్థితులే ఇప్పుడు బీఆర్ఎస్ రజతోత్సవాలు జరుపుకొంటున్న వేళ తెలంగాణలో ఉన్నాయి. అప్పట్లో తెలంగాణ సాధన కోసం ప్రజలు టీఆర్ఎస్ వెంట నడిచినట్టే.. ఇప్పుడు కాంగ్రెస్ చేతిలో బందీ అయిన తెలంగాణ విముక్తి కోసం మరో పోరు సలిపేందుకు బీఆర్ఎస్ వెంట నిలబడ్డారు. కాంగ్రెస్‌ను కాలదన్ని, మళ్లీ కేసీఆర్ వైపు చూస్తున్నారు. తెలంగాణ ఇంటి పార్టీని తలుచుకుంటున్నారు. కేసీఆరే మళ్లీ రావాలని ఆకాంక్షిస్తున్నారు. అందుకే ఏ సమస్య ఉన్నా బీఆర్ఎస్ పార్టీ తలుపు తడుతున్నారు. తెలంగాణ భవన్ గడప తొక్కుతున్నారు. తమ సమస్యలకు పరిష్కారాన్ని తెలంగాణ భవన్ వేదికగా వెతుక్కుంటున్నారు. ఇది కదా అసలైన విజయం.

మారో కోసం...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# దక్షిణాదిన బీజేపీ విస్తరణ ఎలా సాధ్యం?

హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత దేశ రాజకీయాల్లో ఒక స్తబ్దత ఏర్పడింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు చాలా యాంత్రికంగా జరుగుతున్నాయి. మీడియా గ్యాలరీలు దాదాపు ఖాళీగా ఉండగా, ఉభయ సభల్లో కూడా సీట్లు చాలా సందర్భాల్లో ఖాళీగా కనపడుతున్నాయి. సభ్యులు మొక్కుబడిగా చర్చల్లో పాల్గొంటున్నారు. రకరకాల అంశాలపై ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించడం, అడపాదడపా సభలు వాయిదాపడడం కూడా పెద్దగా వార్తల్లోకి ఎక్కడం లేదు. ప్రతిపక్షాలు బలహీనమైతే పార్లమెంట్ ఎలా నడుస్తుందో చెప్పేందుకు ప్రస్తుత సమావేశాలే నిదర్శనం. 'పార్లమెంట్‌లో రాజకీయాలే జరగడం లేదు. మమ్మల్ని కూడా రాజకీయాలపై దృష్టి కేంద్రీకరించకుండా రాష్ట్ర సమస్యల గురించి పట్టించుకోవాలని మా నాయకుడు చంద్రబాబునాయుడు కోరారు' అని తెలుగుదేశం నేత ఒకరు చెప్పారు. మోదీకి కూడా పార్లమెంట్ సమావేశాలపై పెద్దగా ఆసక్తి ఉన్నట్లు కనపడడం లేదు. తన భావి అజెండాను ఎలా వేగంగా పూర్తి చేయాలా అన్న ఆలోచనతోనే ఆయన ఉన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండగానే మధ్యలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాగపూర్‌లో ఆర్ఎస్ఎస్ కేంద్రకార్యాలయానికి వెళ్లడం రాజకీయ పరిశీలకుల దృష్టిని ఆకర్షించింది. మోదీ సంఘ్ కార్యాలయానికి వెళ్లడం, సంఘ్ వ్యవస్థాపకులు హెగ్డేవార్, గోల్వాల్కర్‌లకు నివాళులు అర్పించడం ఒక కీలక సంకేతంగా భావించవచ్చు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాగపూర్‌లోని సంఘ్ కార్యాలయానికి, దేశ రాజధానిలోని ప్రధానమంత్రి కార్యాలయానికి మధ్య గతంలో ఎన్నడూ లేనంతగా సయోధ్య ఏర్పడిందనడంలో సందేహం లేదు. గతంలో వాజపేయి హయాంలో కూడా నాగపూర్‌కు, ఢిల్లీకి మధ్య సయోధ్య ఏర్పర్చేందుకు ప్రయత్నాలు జరిగినప్పటికీ అవి అంతగా సఫలీకృతం కాలేదు. ఈ విషయం నాడు ఉప ప్రధానిగా ఉన్న లాల్ కృష్ణ ఆడ్వాణీ స్వయంగా అంగీకరించారు. 'సంఘ్ సోదర కూటమిలో తమ స్వంత సైద్ధాంతిక మిత్రపక్షాల ఆందోళనను, అభిప్రాయాలను సరైన విధంగా పట్టించుకోలేకపోయామని, వారు ప్రధానంగా మాకు మద్దతునిస్తున్నందువల్ల ఎలాగూ మాతోనే కలిసి ఉంటారులే అన్న ఆత్మవిశ్వాసంతో ఉండిపోయామని, అదే తమ ఓటమికి ఒక కారణమైందని' ఆడ్వాణీ తన ఆత్మకథలో రాసుకున్నారు. సంఘ్‌తో నిత్యసంబంధాలు ఏర్పర్చుకోవడం, సిద్ధాంతానికీ, ఆచరణకూ మధ్య ఐక్యత సాధించేందుకు ప్రయత్నించడం వల్లే మోదీ విజయవంతం కాగలుగుతున్నారని చెప్పక తప్పదు. సిద్ధాంతానికీ ఆచరణకు మధ్య ఐక్యత సాధించడంలో విఫలమైనందువల్లే ఈ దేశంలో వామపక్షాలతో సహా అనేక రాజకీయ పార్టీలు విఫలమవుతున్నాయి. నిజానికి మోదీ సంధి దశలో ఉన్నారు. వచ్చే సెప్టెంబర్ నాటికి ఆయనకు 75 ఏళ్లు పూర్తవుతాయి. అయితే సంఘ్ లోను, కొందరు బీజేపీ పెద్దల విషయంలోనూ అనుసరించిన నిబంధన మోదీకి వర్తించదని ఇప్పటికే స్పష్టమైంది. అందుకు కారణం మోదీ ప్రధానిగా మరి కొన్నేళ్లు కొనసాగాల్సిన అవశ్యకతను సంఘ్, సంఘ్ ప్రాధాన్యతను మోదీ ఇప్పటికే గుర్తించినట్లు కనిపిస్తోంది. ప్రతి రోజూ దేశ వ్యాప్తంగా 83,129 శాఖలను నిర్వహిస్తున్నామని, వారానికి లక్షా 15వేలకు పైగా మిలన్‌లు జరుగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా విస్తరించడంపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించామని ఇటీవల జరిగిన సంఘ్ సర్వప్రతినిధి సభ తర్వాత సహ కార్యవాహ ముకుంద్ మీడియాకు తెలిపారు. ఆసక్తికరమైన విషయం ఏమంటే ప్రతి ఏడాదీ లక్షలమంది యువకులు సంఘ్‌లో చేరుతున్నారని చెప్పారు. దేశ వ్యాప్తంగా ఇటీవల జరిగిన 4,415 ప్రారంభ శిక్షణా శిబిరాల్లో 2,22,962 మంది హాజర్యయారని, వీరిలో 1,63,000ల మంది 14%-%25 సంవత్సరాల వయసు మధ్య ఉన్నవారేనని ఆయన చెప్పారు. ఇంతటి కీలక ప్రభావం ఉన్న సంఘ్ బీజేపీకి అండగా ఉండడమే ఆ పార్టీకి బలం అని మోదీకి తెలుసు. గత సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి కేవలం 240 సీట్లు మాత్రమే లభించిన తర్వాత మహారాష్ట్ర, హరియాణాలో సంఘ్ బలంగా పనిచేసి మళ్లీ మోదీ నిలదొక్కుకునేందుకు కావల్సిన బలాన్ని అందించిందని బీజేపీ నేతలే చెబుతున్నారు. అందువల్ల మోదీ అసంపూర్తిగా ఉన్న తన అజెండాను అమలు చేసేందుకు ఆయనకు సంఘ్ బలం తప్పనిసరి. ఈ క్రమంలో ఆయన సంఘ్ అజెండాను కూడా పూర్తి చేయవలిసి ఉంటుంది. అనుకున్న విధంగా వక్ఫ్ బిల్లు ఆమోదానికి ఆయన రంగం సిద్ధం చేశారు. జమిలి ఎన్నికలకు కూడా ఆయన రాజకీయ పార్టీలను మానసికంగా సిద్ధం చేస్తున్నారు. రానున్న ఏడాది కాలంలో బిహార్, అస్సాం, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ఎన్నికలు జరుగనున్నాయి. వీటిలో మెజారిటీ రాష్ట్రాల్లో గెలవడం బీజేపీకి ఒక అగ్నిపరీక్ష లాంటిది.

# విముక్తి' తీరుతెన్నులెలా?!



'అమెరికా విముక్తి దినం'గా ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన రోజు రానేవచ్చింది. ఇన్నాళ్లూ 'అన్యాయమైన సుంకాల'తో 'అధ్వాన్నమైపోయిన' అమెరికాకు ఏప్రిల్ 2 (బుధవారం) నుంచి విముక్తి లభించి, లక్షల కోట్ల డాలర్లు ఆర్జించి పెట్టగల ప్రతి సుంకాల మోత మోగబోతున్నదని దేశ ప్రజలను ఆయన ఊరిస్తున్నారు. విలక్షణమైన ప్రకటనలతో ఏకకాలంలో తన భక్త గణాన్నీ, ప్రత్యర్థులనూ రంజింపజేయటం ట్రంప్ ప్రత్యేకత. అయితే ఆయన విధించబోయే సుంకాల రంగు, రుచి, వాసన ఆ రెండు వర్గాలకూ అంతుబట్టడం మాట అటుంచి... కొమ్ములు తిరిగిన ఆర్థికవేత్తల అవగాహనకే అందటం లేదు. ట్రంప్ చర్య వల్ల ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటుందని మాత్రం ఆర్థికవేత్తలు జోస్యం చెబుతున్నారు. ఆడం స్మిత్, డేవిడ్ రికార్డో వంటి 18, 19 శతాబ్దాల నాటి స్వేచ్ఛా మార్కెట్ ఆర్థికవేత్తల ఆలోచనల్నించి బయటికొస్తేనే ట్రంప్ అర్థమవుతారని ఆర్థిక నిపుణులు కొందరి వాదన. ట్రంప్ ఒక మాట మీదవుంటే కాస్తయినా అర్థమయ్యే వారు. కానీ ఆయన రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఒకసారి మిత్ర దేశాలకైనా, వేరే దేశాలకైనా ఒకటే నిబంధన అంటారు. మరోసారి తద్విరుద్ధంగా మిత్ర దేశాలతో చర్చించి పరిష్కరించుకుంటామంటారు. ఆ మాటెలావున్నా తొలిసారి అధ్యక్షుడైనప్పుడు 2018%-%19 మధ్య ట్రంప్ చైనాపై విధించిన ప్రతి సుంకాల ప్రభావం ద్రవ్యోల్బణంపై పెద్దగా లేదుగనుక, ఇప్పుడూ ఉండకపోవచ్చని కొందరి మాట. ట్రంప్ ప్రకటించబోయే ప్రతి సుంకాల తీరుతెన్నులెలావుంటాయో ఆయన సన్నిహిత సలహా దారులకు సైతం ఇంతవరకూ తెలియదు. ప్రతి సుంకాలు మధ్యస్థంగా, పరస్పరం చర్చించి పరిష్క రించుకునే విధంగా ఉంటాయని అమెరికా ఆర్థికమంత్రి స్కాట్ బిసెంట్ గత నెలలో తెలిపారు. కీలక వాణిజ్య భాగస్వామ్య దేశాలతో విడివిడిగా చర్చించి ఒప్పందానికొస్తామని అన్నారు. మన వంతుగా ఎలాంటి చర్యలుంటాయో ప్రభుత్వం ఇంతవరకూ వెల్లడించలేదు. కానీ భారత్ తరఫున ట్రంప్ ఇప్పటికే ఒకటి రెండు ప్రకటనలు చేశారు. అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించటానికి భారత్ అంగీకరించిందని ట్రంప్ పక్షం రోజులనాడు చెబితే దానిపై విపక్షాలు పార్లమెంటులో ప్రభుత్వాన్ని నిలదీశాయి. ఇంతవరకూ ఆ విషయంలో ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని, అమెరికాకు చెప్పింది కూడా లేదని ప్రభుత్వం వివరించింది. మంగళవారం మరోసారి ఆయన అదే తరహాలో మాట్లాడారు. భారత్ గణనీయంగా సుంకాలు తగ్గించబోతున్నట్టు 'కొద్దిసేపటి క్రితమే' తనకు సమాచారం అందిందన్నారు. దీనిపై మన ప్రభుత్వం స్పందించలేదు. కానీ యూరప్ నుంచి అమెరికాకు పెను సవాల్ ఎదురుకాబోతున్నదని యూరోపియన్ యూనియన్ (ఈయూ) చేసిన ప్రకటన సూచిస్తోంది. 'అమెరికా ప్రతి సుంకాలు ఏ స్థాయిలోవున్నాయో తెలిసిన వెంటనే ఏం చేయాలన్న అంశంలో పకడ్బందీ ప్రణాళిక సిద్ధమైంద'ని ఈయూ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయన్ తెలియజేశారు. యూరప్ నుంచి వచ్చే స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై 2,800 కోట్ల డాలర్ల మేర సుంకాలు విధించినట్టు గత నెలలో ట్రంప్ ప్రకటించిన వెంటనే, ఆ దేశం నుంచి దిగుమతి చేసుకునే మోటార్ సైకిళ్లు, బోట్లు, మద్యం వగైరాలపై ఈయూ సైతం భారీ సుంకాలు విధించింది. అయితే అదే సమయంలో అమెరికా నుంచి వచ్చే కార్లపై 2.5 శాతం మేర సుంకాలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. అమెరికా%-% ఈయూల మధ్య వార్షిక వాణిజ్యం లక్షన్నర కోట్ల డాలర్లు. యూరప్‌తో సాగుతున్న వాణిజ్యంపై అమెరికాలో 10 లక్షల ఉద్యోగాలు ఆధారపడివున్నాయి. ఈ 'విముక్తి' సుంకాల రగడ పర్యవసానంగా మనతోపాటు అమెరికా, యూరప్, లండన్, జపాన్, హాంకాంగ్ తదితర ప్రపంచమార్కెట్లన్నీ పల్టీలు కొడుతున్నాయి. అన్నిచోట్లా అమెరికా షేర్లు పతనమవుతున్నాయి. చాలామంది ఈ సుంకాలెలా ఉండబోతున్నాయో తెలిసేవరకూ వేచి చూసే ధోరణిలో ఉండబట్టి కొంత నిలకడ కనబడుతోంది. కానీ ట్రంప్ అన్నంతపనీ చేస్తే ప్రపంచ మార్కె ట్లకు బుధవారం శాపగ్రస్త దినం కావడం ఖాయం. సుంకాలు పెంచటంవల్ల అమెరికాకు దిగుమ తయ్యే సరుకుల ధరలు ఆకాశాన్నంటుతాయి. ఏటా అమెరికా 3 లక్షల కోట్ల డాలర్ల సరుకును దిగు మతి చేసుకుంటుంది. సరుకుతో నిమిత్తం లేకుండా అన్నిటిపైనా 20 శాతం అదనంగా సుంకం విధి స్తామని ట్రంప్ చెబుతున్నారు. ఈ లెక్కన ఏటా 60,000 కోట్ల డాలర్ల ఆదాయం లభిస్తుంది. కానీ ఈ భారాన్ని చివరకు దేశ పౌరులే మోయాల్సివుంటుందని, అది భారమవుతుందని ట్రంప్ గ్రహించటం లేదు. ఇప్పటికే జీవనవ్యయం పెరిగి, బ్యాంకుఖాతాలు ఖాళీ అవుతూ, ఉద్యోగాలు కోల్పోయే స్థితి వుండగా, ప్రతి సుంకాలతో ఇది మరింత విషమిస్తుంది. మాంద్యం ముంచుకొస్తుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థను సుస్థిరపరుస్తానని, ఉద్యోగాల విషయంలో శ్వేతజాతి అమెరికన్ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దుతానని ట్రంప్ ఇచ్చిన హామీని నమ్మి జనం ఆయన్ను భారీ మెజారిటీతో గెలిపించారు. కానీ అందుకు విరుద్ధంగా అమలులో ఉన్న అంతర్జాతీయ అమరి కను ధ్వంసం చేసే పనిలో ట్రంప్ బిజీగా ఉన్నారు. ఆయన చర్యలు దేశాన్ని 1930నాటి ఆర్థిక మాంద్యం రోజులకు తీసుకెళ్లినా ఆశ్చర్యం లేదని పలువురి మాట. 1930 జూలైలో నాటి అధ్యక్షుడు హెర్బర్ట్ హూవర్ స్మూట్%-%హాలీ ట్యారిఫ్ చట్టాన్ని తీసుకురావటంతో అమెరికా దిగుమతులు 67 శాతం పడిపోయి ఆ దేశ ఆర్థికవ్యవస్థ కళ్లు తేలేసింది. ఇప్పుడు ట్రంప్ అలాంటి దుస్సాహసానికి దిగబోతున్నారు. పర్యవసానాలెలావుంటాయో చూడటం తప్ప ప్రపంచంలో దీన్ని నివారించగల వారెవరూ లేరు.

# వ్యర్థాలూ విలువైన వనరులే!



అందివచ్చిన లక్షణాలు. వ్యర్థాల నుంచి తిరిగి వస్తువులను ఉత్పత్తి చేసే సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ తరతరాలుగా మనకు అలవాటైనదే. వస్తు ఉత్పాదన, వినియోగం, పంపిణీ సుదీర్ఘకాలం సాగేందుకు సహాయపడే సర్క్యులర్ ఎకానమీ నేడు మనముందున్న ప్రత్యామ్నాయం. వస్తువులను వీలైనంత ఎక్కువ కాలం వినియోగించడమే కాకుండా, కాలం తీరిపోయి వ్యర్థాలుగా మిగిలిన వాటిని తిరిగి వాడకంలోకి తేవడమే సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ ప్రాథమిక సూత్రం. మనదేశానికి సంబంధించి ఇలాంటి వస్తు పునరుత్పాదక ఆర్థిక వ్యవస్థ 2050 నాటికి రెండు లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరి, కోటి ఉద్యోగాలను సృష్టించనుంది. అందుకే పునరుత్పాదక పరిశ్రమలకు, స్టార్టప్‌లకు భవిష్యత్తు ఉజ్జ్వలంగా ఉండబోతోంది.

ఆర్థికాభివృద్ధి జోరుతో వస్తు వినియోగం అంతకంతకూ పెరిగిపోతోంది. మన దేశంలో వస్తు వినియోగం 1970లో సుమారు వంద కోట్ల టన్నులకుపైబడి ఉండగా, 2015కల్లా 700 కోట్ల టన్నుల స్థాయికి చేరింది. 2030 నాటికి అది సుమారు 1400 కోట్ల టన్నులను దాటే సూచనలు ఉన్నాయి. వస్తువుల వాడుకతోపాటే వ్యర్థాలూ అదే స్థాయిలో పెరిగిపోతున్నాయి. ఆర్థికాభివృద్ధి జోరుతో వస్తు వినియోగం అంతకంతకూ పెరిగిపోతోంది. మన దేశంలో వస్తు వినియోగం 1970లో సుమారు వంద కోట్ల టన్నులకుపైబడి ఉండగా, 2015కల్లా 700 కోట్ల టన్నుల స్థాయికి చేరింది. 2030 నాటికి అది సుమారు 1400 కోట్ల టన్నులను దాటే సూచనలు ఉన్నాయి. వస్తువుల వాడుకతోపాటే వ్యర్థాలూ అదే స్థాయిలో పెరిగిపోతున్నాయి. దేశంలో ఏటా సుమారు 6.2 కోట్ల టన్నుల ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్స్ తదితర వ్యర్థాలు పోగవుతున్నాయి. ఒకవైపు వ్యర్థాల పారబోత ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతుండగా మరోవైపు సహజ వనరులు తరిగిపోతున్నాయి. అడ్డూ అదుపూ లేని వ్యర్థాల ఉత్పత్తి వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాన్ని నిలువరించడానికి తక్షణ చర్యలు చేపట్టడం అత్యవసరంగా మారింది. జనాభా పెరుగుదల, వేగంగా సాగుతున్న పట్టణీకరణ, వాతావరణ మార్పులు, పర్యావరణ కాలుష్యం పెచ్చుమీరుతున్న దరిమిలా పునరుత్పాదనపై ఆధారపడే సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ వైపు భారత్ మొగ్గు చూపక తప్పని పరిస్థితి నెలకొంది. వాతావరణానికి అనుకూలంగా జీవనం సాగించడం, సుస్థిర ఆర్థిక విధానాలను పాటించడం, వ్యర్థాలను సైతం ఒక వనరుగా భావించడం మనకు వారసత్వంగా


## తప్పనిసరి అవసరం

ఆసియా పసిఫిక్ పునరుత్పాదక ఆర్థిక వేదిక 12వ ప్రాంతీయ సదస్సు ఇటీవల రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో జరిగింది. వ్యర్థాల నిర్వహణ, వస్తువుల పునరుత్పాదన ద్వారా సర్క్యులర్ ఆర్థికాన్ని బలోపేతం చేయడంలో ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడం ఈ సదస్సు ముఖ్యోద్దేశం. ఈ వేదిక రెడ్యూస్ (వస్తు వినియోగం తగ్గించడం), రీయూజ్ (వస్తువుల పునర్ వినియోగం), రీసైకిల్ (పునరుత్పాదన) అనే కీలకాంశాలపై దృష్టి నిలిపింది. దీర్ఘకాలిక సుస్థిర ఉత్పాదన పద్ధతులను, వినియోగ విధానాలను పెంపొందించేందుకు అవసరమైన రోడ్‌మ్యాప్‌పై ఈ సందర్భంగా విస్తృత చర్చ జరిగింది. 2009లో ప్రారంభమైన ఈ వేదిక వ్యర్థాల సమర్థ నిర్వహణ ద్వారా వనరుల సక్రమ వినియోగాన్ని పెంచేందుకు పనిచేస్తోంది. శీఘ్ర ఆర్థికాభివృద్ధి, వనరుల తరుగుదల, పెరుగుతున్న వ్యర్థాల కారణంగా పుట్టుకొస్తున్న సవాళ్లకు పరిష్కారం అందించే దిశగా అడుగులు వేస్తోంది. సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ సరైన ప్రత్యామ్నాయం మాత్రమే కాకుండా, ప్రస్తుతం తప్పనిసరి అవసరమన్న సంగతిని అందరూ గుర్తించాలి. ఈ దృష్టికోణం మన వస్తు ఉత్పాదన, వినియోగ, నిర్వహణ పద్ధతుల్లో మౌలిక మార్పు తీసుకొస్తుంది. సమర్థంగా పనిచేసే సర్క్యులర్ ఆర్థికం సహజ వనరులను సంరక్షించడంతోపాటు పారిశ్రామిక నవీకరణకు, ఆర్థిక సామర్థ్యానికి, ఉద్యోగాల కల్పనకు సాయపడుతుంది. ప్రతి దశలో వస్తు వినియోగంలో తరుగుదల, పునర్వినియోగం, పునరుత్పాదనలను ప్రోత్సహిస్తూ వస్తువుల డిజైన్ నుంచి వాటి అంతిమ నిర్వహణ దశ వరకూ ప్రభావం చూపుతుంది. వ్యర్థాల నిర్మూలన, వనరుల సమర్థ వినియోగంపై దృష్టి నిలిపి ఉత్పత్తులు, ఉత్పాదక పద్ధతుల్ని ప్రోత్సహించే సరికొత్త నమూనాకు సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ పునాదులు వేస్తుంది. 2030 నాటికి సమగ్రాభివృద్ధి సాధించాలన్న లక్ష్యాన్ని సాధించడానికి ఈ ఆర్థిక వ్యవస్థ ఒక దీటైన వ్యూహం కాబోతోంది.

## స్వావలంబనకు మార్గం

దేశాన్ని పునరుత్పాదక ఆర్థిక వ్యవస్థ దిశగా నడిపేందుకు సహాయ పడగల విధానాలను, ప్రాజెక్టులను ప్రభుత్వం నిరంతరం రూపొందిస్తోంది. ఇందులో భాగంగానే ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, ఈ-వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, భవన నిర్మాణం, కూల్చివేత వ్యర్థాల నిబంధనలు, లోహాల పునరుత్పాదన వంటి పలు అంశాల్లో ప్రత్యేక విధానాలను రూపొందించి అమలు పరుస్తోంది. దేశంలో పునరుత్పాదక పరిశ్రమను ప్రోత్సహించే దిశగా నీతిఆయోగ్ కూడా అనేక చర్యలు చేపట్టింది. ఫ్లైయాష్ వంటి వ్యర్థాలను నిర్మాణాల్లో వినియోగించడంలో గణనీయమైన ప్రగతి చోటుచేసుకుంది. దేశాన్ని సరళరేఖలా సాగే ఆర్థిక వ్యవస్థ నుంచి పునరుత్పాదక సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థగా మార్చే దిశగా సలహాలూ సూచనలు అందించడానికి ప్రభుత్వం 11 కమిటీలను నియమించింది. పర్యావరణ అనుకూలమైన జీవనశైలిని పెంపొందించేందుకు మిషన్ లైఫ్‌స్టైల్, 2070 నాటికి కర్బన ఉద్గారాల నిర్మూలనకు ఉద్దేశించిన పంచామృత్ వంటి కార్యక్రమాల రూపకల్పన, అమలు ద్వారా భారత్ ఈ రంగంలో తన నాయకత్వాన్ని చాటుతోంది. వీటికి తోడు పట్టణ వ్యర్థాల నిర్వహణ, వ్యర్థ జలశుద్ధి వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్న స్వచ్ఛభారత్ మిషన్, అమృత్ 2.0 వంటి కార్యక్రమాలూ ఇందులో భాగమే. అతితక్కువ కర్బన ఉద్గారాలు కలిగి ఉండి, వనరుల సమృద్ధిని సాధించే సమాజాన్ని నిర్మించే దిశగా భారత ప్రభుత్వం నిబద్ధతను చాటుతోంది. ఇందులో భాగంగానే బయో సీఎన్‌జీ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, ఈ-వ్యర్థాల పునరుత్పాదన వంటి కార్యక్రమాలూ చేపట్టింది. పునరుత్పాదక ఆర్థిక వ్యవస్థను అందిపుచ్చుకోవడం దేశానికి లాభసాటిగా మారనుంది. కాలుష్యాన్ని, వస్తు వ్యర్థాలు కొండలుగా పేరుకుపోవడాన్ని తగ్గించేందుకు ఇది ఎంతగానో ఉపయుక్తం. పరిమితంగా ఉన్న వనరులను తక్కువగా, మరింత సమర్థంగా వాడుకొనేలా సరికొత్త విధానాలను అవలంబించడం ప్రయోజనకరం. ఇది సరికొత్త వ్యాపార నమూనాలకు బాటలు వేస్తుంది. దేశం స్వావలంబన సాధించేందుకు దోహదపడుతుంది.

# సామాన్య మదుపరులకు ఏఐ సాయం



అందించడం ప్రారంభిస్తే, దేశీయ పెట్టుబడిదారులకు గొప్ప అవకాశాన్ని కల్పించినట్లే! ఇప్పటి వరకు స్టాక్ మార్కెట్ సమాచారం అర్థం చేసుకునేందుకు ఇంగ్లిష్ తెలిసినవాళ్లే ఎక్కువగా దృష్టి సారించేవారు. కానీ, ఏఐ ఆధారిత అనువాద వ్యవస్థలు స్టాక్ మార్కెట్ డేటాను రియల్ టైమ్‌లో స్థానిక భాషల్లో అందిస్తే- చిన్న మదుపరులు, వ్యాపారులు కూడా తమ పెట్టు బడులను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవడం వీలవుతుంది.

భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. అయినా, స్టాక్ మార్కెట్లలో సామాన్యుల భాగస్వామ్యం నామమాత్రమే. మార్కెట్లకు సంబంధించిన సమాచారం ప్రాంతీయ భాషల్లో అందకపోవడం సాధారణ మదుపరులకు ప్రాథమిక అవరోధంగా మారుతోంది. భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. అయినా, స్టాక్ మార్కెట్లలో సామాన్యుల భాగస్వామ్యం నామమాత్రమే. మార్కెట్లకు సంబంధించిన సమాచారం ప్రాంతీయ భాషల్లో అందకపోవడం సాధారణ మదుపరులకు ప్రాథమిక అవరోధంగా మారుతోంది. దేశంలో చాలామంది రోజువారీ వ్యవహారాలకు మాతృ భాషలనే ఉపయోగిస్తారు. మరోవైపు, స్టాక్ మార్కెట్ సమాచారం ప్రధానంగా ఆంగ్లంలోనే లభ్యమవుతోంది. దీనివల్ల సాధారణ పెట్టుబడిదారులకు మార్కెట్ విశ్లేషణలను అర్థం చేసుకోవడం కష్టతరంగా మారింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు కృత్రిమ మేధ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎమ్ఎల్) వంటి సాంకేతికతల వాడకం చాలా ప్రయోజనకరం కానుంది. భారతీయ స్టాక్ మార్కెట్లు ప్రాంతీయ భాషల్లో సమాచారాన్ని

పారదర్శకతకు ఆస్కారం

మార్కెట్ ట్రెండ్‌లను, కంపెనీ పనితీరును, పెట్టుబడి అవకాశాల కోసం ప్రస్తుతం అనేక మంది చిన్న పెట్టుబడిదారులు మధ్యవర్తులపై ఆధారపడాల్సి వస్తోంది. ఏఐ ఆధారిత ప్రాంతీయ భాషా సేవలు అందుబాటులోకి వస్తే, స్టాక్ మార్కెట్ పరిశీలనలో మరింత పారదర్శకత నెలకొంటుంది. ప్రత్యేకంగా వెబ్‌సైట్‌లు, మొబైల్ యాప్‌లు, ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు తెలుగుతోపాటు ఇతర ప్రాంతీయ భాషల్లో స్టాక్ మార్కెట్ సమాచారం అందిస్తే, మరికొంతమంది చిన్న పెట్టుబడిదారులు ఇందులోకి ప్రవేశించే అవకాశం ఉంటుంది. పట్టణాలు, చిన్న నగరాల్లో స్టాక్ మార్కెట్‌పై ఆసక్తి ఉన్నప్పటికీ, భాషా అవరోధం వల్ల వారంతా పెట్టుబడి పెట్టడానికి సుముఖత చూపడంలేదు. ఏఐ పరిజ్ఞానం సాయంతో ఈ పరిస్థితి త్వరలోనే మారిపోయే అవకాశం ఉంది. ఇటువంటి పరిణామం ఆర్థికరంగ నిపుణులకూ కొత్త అవకాశాలను కల్పిస్తుంది. స్టాక్ మార్కెట్ విశ్లేషణను తెలుగు సహా ఇతర భాషల్లో అందించగల రిపోర్టర్లు, బ్లాగర్లు, వ్యాపార విశ్లేషకులకు డిమాండ్ పెరిగే ఆస్కారం ఉంటుంది. స్థానిక భాషల్లో ఏఐ ఆధారిత పెట్టుబడి విశ్లేషణ అందుబాటులోకి వస్తే, భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ స్టాక్ మార్కెట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలను సులభంగా అర్థం చేసుకోగలుగుతారు. ఏఐ, ఎమ్ఎల్ మోడళ్లను ఉపయోగించి స్టాక్ మార్కెట్ డేటాను భాషాగతంగా అనువదించేటప్పుడు కొన్ని సవాళ్లు కూడా ఎదురుకావచ్చు. ముఖ్యంగా ఆర్థిక, పెట్టుబడి రంగాలకు ప్రత్యేకమైన పదజాలాన్ని సరిగ్గా అనువదించాలి. ఒక పదానికి ఒక భాషలో ఉన్న అర్థం, మరో భాషలో తేడా ఉండవచ్చు. ఉదాహరణకు, 'బుల్ మార్కెట్' అనే పదానికి తెలుగు పదం సృష్టించడం కష్టమే. ఇలాంటి విషయాల్లో ఏఐ మోడళ్లు మెరుగు పడాల్సిన అవసరం ఉంది. వినియోగదారులు కూడా నూతన ఆర్థిక పదజాలాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి. భవిష్యత్తులో ఏఐ ఆధారిత భాషా సేవలు మరింతగా మెరుగుపడితే, భారతీయ స్టాక్ మార్కెట్ విస్తృత స్థాయిలో ప్రజాదరణ పొందే అవకాశం ఉంది. ఇప్పటివరకు, స్టాక్ మార్కెట్ మునుపటి తరం పెట్టుబడిదారులదే అనే భావన కొనసాగింది. కానీ, సాంకేతిక మార్పులతో కొత్త తరం కూడా ముందుకు వస్తుంది. కొత్తగా ఉద్యోగాల్లో చేరిన యువత రియల్ టైమ్ మార్కెట్ సమాచారం సొంత భాషలోనే పొందగలిగితే, పెట్టుబడులను మరింత వ్యూహాత్మకంగా నిర్వహించగలుగుతారు. ఇలాంటి మార్పులు వచ్చేందుకు నియంత్రణ సంస్థలు, స్టాక్ ఎక్స్ఛేంజీలకు సంబంధించిన చట్టాలు, వాటిలో సవరణలు, స్టాక్ ఎక్స్ఛేంజీలు- పెట్టుబడిదారుల మధ్య సమన్వయం అవసరం.

## సమాన అవకాశాలు

స్టాక్ మార్కెట్ సమాచారం సమయానికి నిక్కచ్చిగా సులభతరంగా అందుబాటులో ఉంటే, పెట్టుబడిదారులు సరైన అవగాహనతో ముందడుగు వేసే అవకాశం ఉంటుంది. ఇలాంటి మేలైన మార్పులతో భారతీయ స్టాక్ మార్కెట్ మరింత విస్తృతమవుతుంది. ఏఐ ఆధారిత భాషా అనువాద వ్యవస్థలు, ఎమ్ఎల్ మోడళ్ల రూపకల్పనల ద్వారా స్టాక్ మార్కెట్ సమాచారం ప్రాంతీయ భాషల్లో అందించగలిగితే, అదొక విప్లవాత్మక మార్పే అవుతుంది. దేశంలోని ప్రతి పెట్టుబడిదారుడు మార్కెట్‌ను అర్థం చేసుకోవడానికి భాషే ప్రధాన అవరోధంగా మారకుండా, అందరికీ సమాన అవకాశాలు లభించాలంటే, ఏఐ ఆధారిత స్థానిక భాషా సేవలు సత్వరమే అందుబాటులోకి రావాలి. ఈ పరిణామం స్టాక్ మార్కెట్‌కు మాత్రమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థకూ గొప్ప మలుపుగా మారవచ్చు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమును ఏర్పాటు చేయుటకు అనుమతీ ఇవ్వండి.



కర్నూలు న్యూస్ : : కర్నూల్ నగరపాలక సంస్థ పరిధిలోని ధర్మపేట 43 వార్డు పరిధిలోను కర్నూలు క్లబ్ ధర్మపేట సర్కిల్ నందు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమును ఏర్పాటు చేయుటకు అనుమతులు ఇవ్వాలని కర్నూలు నగర మేరకు ప్రజా చైతన్య పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు... మున్సిపాల్ కమిషనర్ నుండి అనుమతులు మంజూరు చేయించలని కోరారు..ఈ సందర్భంగా ప్రజా చైతన్య పార్టీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు శివ శంకర్ ,క్రాంతి కుమార్ లు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాల నుండి యువజన సంఘం పిసి వైఎస్ ప్రజా చైతన్య పార్టీ పిసిపిల ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూ నామాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహము ఏర్పాటుకు సుదీర్ఘ పోరాటానికిని పోరాటాలు చేస్తున్నామని తెలిపారు.ఇప్పటికైనా అనుమతులు ఇస్తూ ఈ పోరాటానికి స్వస్తి పలుకుదానిని కోరారు. తాము అనేకమంది అధికారులకు,ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ వాయిదాలు వేయడం అనుమతులు ఇవ్వలేదన్నారు. రాజకీయ పార్టీల నాయకులకు,సినీ హీరో ల విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు ఇస్తున్నారు కానీ భారత రాజ్యంగా నిర్మాత డా. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వక పోవడం బాధాకరం అని అన్నారు.అదే విధంగా చివరకు సంఘాల నాయకులకు విగ్రహం లను ఏర్పాటుకు అనుమతులు ఇస్తున్నారు. ప్రపంచ మేధావి ప్రపంచ సామాజిక ఉద్యమ నాయకుడు అయిన విశ్వ రత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమును ఏర్పాటు చేయుటకు చేసుకొనుటకు అనుమతులు ఇవ్వకుండా కాలయాపన చేయడం అన్ని విధాల ఆటంకాలు లేనప్పటికీ నిర్లక్ష్యమైన విధివిధానాలను అవలంబించడం దారుణం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య పార్టీ గౌరవ సలహాదారులు చెన్నయ్య కార్యవర్గ సభ్యులు చిన్న మద్దిలేటి,ప్రభు,ఈశ్వర్,అలీ,బాలస్వామి పాల్గొన్నారు.

## మద్యపాన వ్యసనానికి చెక్. కర్నూల్ లో కేర్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం




: కర్నూల్ : కర్నూల్ జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో మద్యపాన వ్యసన నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ, "కేర్" కమిటీ, అనంత ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ మరియు ఆల్కహాల్ అనామలీస్ వంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి మచ్చ సుధీర్ బాబు మాట్లాడుతూ, "మద్యపాన వ్యసనం ఒక వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా, అతని కుటుంబం, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీనివల్ల ఆరోగ్య సమస్యలు, ఆర్థిక నష్టాలు, కుటుంబ కలహాలు, సమాజంలో అసమతుల్యతలు చోటుచేసుకుంటున్నాయి. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న డి-అడిక్షన్ కేంద్రాల ద్వారా మేము బాధితులకు చికిత్సతో పాటు పునరావాసం కోసం అన్ని విధాల సహాయాన్ని అందిస్తున్నాం," అని తెలిపారు. అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ రావిపాటి హనుమంతరావు మాట్లాడుతూ, "మద్యపానం వల్ల వ్యక్తిగతం నుండి సామాజిక స్థాయికి వరకు అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. కుటుంబం పై భారం, ఉద్యోగ నష్టం, శారీరక-మానసిక వ్యాధులు, పిల్లలపై ప్రభావం మొదలైనవి తీవ్రంగా పెరుగుతున్నాయి. ఈ సమస్యలపై అవగాహన కల్పించడమే కాకుండా, బాధితులను పునరావాస దిశగా నడిపించాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు. ఆల్కహాల్ అనామలీస్ సంస్థ ప్రతినిధి జనార్ధన్ మాట్లాడుతూ, "వ్యసన గ్రస్తులకు మేము మానసిక మద్దతుతో పాటు వైద్య సహాయం, కౌన్సెలింగ్, మరియు వారి జీవన విధానంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి పునరావాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. సమాజం నుంచి సహకారం లభిస్తే మేము మరింత విస్తృతంగా సేవలందించగలం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంత ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు శ్రీ డి. రామకృష్ణారెడ్డి, రాజశేఖర్ గౌడ్, ఎక్సైజ్ సీఐలు చంద్రహాస్ మరియు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



## ఏప్రిల్ 14 సోమవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం..."రద్దు - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు క్రైమ్ : 14 వ తేదీన డా. బి ఆర్ అంబేద్కర్ (ప్రభుత్వ సెలవు దినం) జయంతి సందర్భంగా " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ను " రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## పర్యావరణ పరిరక్షణ లో ప్లాస్టిక్ రీసైక్లింగ్ పాత్ర ' అనే అంశంపై వ్యాసరచన పోటీలు.



కర్నూలు సిటీ : నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ,లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో పృథ్వి దినోత్సవాన్ని పురస్కరించుకొని ' పర్యావరణ పరిరక్షణ లో ప్లాస్టిక్ రీసైక్లింగ్ పాత్ర ' అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి ,నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ తేదీ ఉదయం 11 గంటలకు వ్యాసరచన పోటీలను నిర్వహించబడతాయని 4 నుంచి 10 సంవత్సరాల్లోపు వారిని సబ్ జూనియర్స్ గానూ, 11 నుంచి 15 సంవత్సరాలలోపు వారిని జూనియర్స్ గానూ ,15 సంవత్సరాలు పైబడిన వారిని సీనియర్స్ గాను పరిణింపబడతారని ప్రతి విభాగం నుంచి ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని ఆసక్తి గల వారు తమ పేర్లను వెంకటరమణ కాలనీ మొదటి లైన్లో ఉన్న నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని లేదా 9396861308 నెంబర్ కు సంప్రదించవచ్చని తెలిపారు

## కార్తికేయునికి పౌర్ణమి పూజలు



:మద్దికేర :- మండలకేంద్రమైన మద్దికేర గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి పౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకుడు విజయ్ ప్రసాద్ యాదవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ చైత్ర పౌర్ణమి ని పురస్కరించుకొని అర్చకుల బృందం వేకువ ఝాముననే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూలమూర్తికి పంచాంభృత అభిషేకం, విభూది, కుంకుమ, చందనాల తొ అభిషేకాదులు నిర్వహించామన్నారు. తమలపాకులతొ పూజ చేసి, అర్చనలు, ప్రత్యేక పూజలు చేసామన్నారు. గంధపుష్ప ధూపదీప నైవేధ్యాలు సమర్పించి మంగళహారతి ఇచ్చి భక్తులకు నిజరూప దర్శనం కల్పించామన్నారు. పలువురు భక్తులచె సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం చేయించామని ఆయన తెలిపారు. పౌర్ణమి సందర్భంగా వివిధ గ్రామాలనుండి భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి ముడుపులు, కానుకలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తదులకు అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదం చేశారు. దాతల సహాయంతో భక్తులకు అన్నప్రసాదం వితరణ గావించారు.

## ఆలయ అభివృద్ధికి ? 100116 ఏ రూపాయలు విరాళము :- ఈఓ రెబ్బా వీరయ్య



: ఏప్రిల్ 12, మద్దికేర :- మద్దికేర మండలం పెరవలి గ్రామంలో వెలసిన శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి ఆలయ అభివృద్ధికి తుగ్గలి మండలం ఎద్దులదొడ్డి గ్రామానికి చెందిన శ్రీమతి రాముల రంగమ్మ శ్రీ రాముల నాగన్న దంపతులు లక్షా నూట పదహారు రూపాయల విరాళం ఇచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహనాధికారి రెబ్బా వీరయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉభయ దాతలు ఆలయ కార్యాలయం కి విచ్చేసి నగదు ను అందించాడని తెలిపారు. అనంతరం వారు శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారని తెలిపారు. అర్చకులు కోమందూరి రంగనాథాచార్యులు బృందం వారికి శాలువ, పూలమాల వేసి, తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదం చేశారని ఆయన తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు విరివిగా విరాళాలు అందివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి మాజీ అధ్యక్షుడు దస్తగిరి గౌడ్,

## చర్ల కొత్తూరు పుల్లయ్యచౌదరి కి సన్మానము.




: కర్నూలు : తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పి హనుమంతరావు చౌదరి,ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ జిల్లా, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన చెర్ల కొత్తూరు పుల్లయ్య చౌదరిని, సన్మానించడం జరిగింది. హనుమంతరావు చౌదరి, తెలుగుదేశం పార్టీజిల్లా అధ్యక్షుడు తిక్క రెడ్డి ఆధ్వర్యంలో ఎంఎమ్మెల్సీ బీటీ నాయుడు కూడా చైర్మన్ శోమిశెట్టి వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర యాదవ్, జేమ్స్, బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు నంద్యాల నాగేంద్ర,ప్రసాదు, భాష,తెలుగుదేశం పార్టీ నాయకుల,ఆధ్వర్యంలో చర్ల కొత్తూరు పుల్లయ్యచౌదరి ని సన్మానించడం జరిగింది. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తో కలిసి పనిచేయాలని చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేయాలని ప్రజలతో మమేకమై కలసి మెలసి ప్రతి ఒక్క నాయకుడు ప్రతి ఒక్క కార్యకర్త తెలుగుదేశం పార్టీ కి పనిచేయాలని అన్నారు.

## విప్లవ. వీరుడు జార్జిరెడ్డి ఆశయాలను సాధిద్దాం




: శ్రీశైలం : శ్రీశైలం మండలం లో స్థానిక స్థానిక కార్యాలయంలో టి యు సి ఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ. కామ్రేడ్. జార్జి రెడ్డి 53 వర్ధంతి సభలను14.42025. సభను జయప్రదం చేయాలని . ప్రధానంగావిద్యార్థి యువకులు. ఆయన స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందని. తమ జీవితాన్ని విద్యార్థి దశలో విద్యలో మార్పు కోసంకులం పేరు మీద వేస్తున్న. ఏబీపీ మతతత్వ విద్యార్థి సంఘ చేస్తున్న అరాచకానికి వ్యతిరేకంగా పోరాడి కామ్రేడ్ జార్జి రెడ్డి అమరుడయ్యారు లక్షలాది హృదయాల లో ప్రగతిశీల భావాలు నాటి కోట్లాది విద్యార్థులను చైతన్య తరంగాలుగా సృష్టించిన మేధావి జార్జి రెడ్డి అన్నారు. ప్రగతిశీల విద్యార్థుల ఉస్మానియా అరుణతార హైదరాబాద్ చేగువేరా జార్జి రెడ్డి అన్నారు దేశ అవినీతిపై తెలుగునేలపై జార్జి సాగించిన ప్రయాణం నూతన చరిత్రకి నాంది అన్నారు జార్జి భౌతికంగా దూరమై 50 వసంతాలైన చరిత్రక సందర్భంలో ఆయన జ్ఞాపకాలను నాటి ఘటనను నెమరు వేసుకొని భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు జార్జిరెడ్డి ఆశయ సాధన కోసం ప్రగతిశీల యువకులు విద్యార్థులు పోరాటం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో. ఏప్రిల్ 14 వ తారీకు జాజిరెడ్డి వర్ధంతి సవరణ జయప్రదం చేయాలని యువతి యువకులను. అన్ని వర్గాల ప్రజలను కోరడమైనది ఈ కార్యక్రమంలో పి వై ఎల్.రాజు.ఉదయ్ కుమార్.టి యు సి ఐ వై శీను పి మల్లికార్జున గోపాల్ నాయక్. అప్పలకొండ మహేష్ రెడ్డి. ఎస్.కె షేక్షావలి.వెంకటేశ్వర్లుబాబు సమద్ మల్లమ్మ అచ్చమ్మ శివమణి తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు ఇంద్రానగరలో మత్తు పదార్థాలు మరియు మాడకద్రవ్యాల వల్ల వచ్చు అనారోగ్య సమస్యలపై ప్రజల కుఅవగాహన కల్పించుట.

ఆత్మకూరు : రాజశ్రీ కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ గారి అదేశాలమేరకు రాజశ్రీ ప్రొహిబిషన్





మరియ ఎక్సైజ్ సుపెరింటెండెంటు నంద్యాల వారు ఎస్ రవి కుమార్ వారి ఆదేశాల మేరకు రాజశ్రీ .ఎస్పై ప్రొహిబిషన్ మరియ ఎక్సైజ్ సుపెరింటెండెంటు నంద్యాల రాముడు గారి ఆధ్వర్యం లో (కేర్) (కమిటీఫార్ ఆల్కహాల్.అవేర్నెస్ అండ్ .రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్. ) క్యరాక్రమం లో భాగంగా ఆత్మకూర్ నందు గల ఇందిరా నగర్ యందు మత్తు పదార్థాలు మరియు మాడకద్రవ్యాల వల్ల వచ్చు అనారోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తదుపరి మత్తు పదార్థాలకు బానిస అయిన వ్యక్తులకు ఆత్మకూర్ గవర్నమెంట్ డాక్టర్ గారి తో సమావేశం ఏర్పాటు చేసి డాక్టర్ గారి ద్వార అవగాహన కలిపించడం జరిగినది. తదుపరి రాజశ్రీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియ ఎక్సైజ్ కుర్నూల్ మరియు రాజా శ్రీ ప్రొహిబిషన్ మరియ ఎక్సైజ్ సుపెరింటెండెంటు నంద్యాల వారు ఎస్ రవి కుమార్ వారి ఆదేశాల మేరకు రాజశ్రీ %రూంర్%. ప్రొహిబిషన్ మరియ ఎక్సైజ్ సుపెరింటెండెంటు నంద్యాల రాముడు గారి ఆధ్వర్యం లో ఎక్సైజ్ స్టేషన్ నందు వివిద కేసుల యందు పట్టుపడిన మొత్తం (72) కేసులలో 200 లీటర్లు నాటుసారాయి, 99.05 లీటర్లు. లిక్కర్ ను, నాన్ డ్యూటి పైడ్ 362.34 లిక్కర్ ను లీటర్లు (4146 బాటిల్స్) ను నశింపచేయదమైనది. తదుపరి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారి ద్వారా ప్రజలకు తెలియజేయడం ఏమి అనగా ఎవరైనా నాటసారాయి తయారుచేసిన రవాణా చేసిన అమ్మిన మాకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుకో కోరడమైనది సమాచారం కొరకు టోల్ ఫ్రీ నో. 14405, ఫోన్. 9440902585, 9177299067, 8328307774 ఇట్లు ప్రొహిబిషన్ మరియ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆత్మకూర్.కిషోర్ కుమార్

## జార్జిరెడ్డి 53 వ వర్ధంతి సభలను జయప్రదం చేయండి

### హ పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ

ఆదోని : : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి సభలను ఏప్రిల్ 14 నుండి 20 వరకు జరుగు సభలను ,సదస్సులను జయప్రదం చేయాలని




పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,జిల్లా కోశాధికారి కె.సోమశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం నాడు స్థానిక ఆదోని పట్టణంలోని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం నందు జార్జిరెడ్డి వర్ధంతి సభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ జార్జిరెడ్డి కేరళలో జన్మించారని తెలిపారు. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తన ఉన్నత విద్య వరకు విద్యను అభ్యసించారని అన్నారు. 1967 సంవత్సరం నాటికి ఉస్మానియా యూనివర్సిటీలో కామ్రేడ్ జార్జిరెడ్డి చేరేటప్పటికి యూనివర్సిటీలో మహిళలపై ర్యాగింగ్లు, వెనుకబడినటువంటి వర్గాల విద్యార్థులపై దాడులు జరిగేటువంటివి ,వాటిని ఎదిరించి పోరాడాటంలో జార్జిరెడ్డి ముందు వరసలో నిలుచున్నాడని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో జరిగే అన్యాయాలపై, అక్రమాలపై సమర శంఖం పూరించి, విద్యార్థులను జార్జి రెడ్డి చైతన్యవంతం చేశారన్నారు. మతోన్మాద శక్తుల గుండెల్లో రైలును పరిగెత్తించాడని ఆయన సేవలను కొనియాడారు. కామ్రేడ్ జార్జిరెడ్డి నక్సల్బరీ, శ్రీకాకుళం సాయుత పోరాటాలతో ప్రభావితుడై శాస్త్రీయ దృష్టిని అలవర్చుకున్నాడని అన్నారు. భారతదేశ పీడిత ప్రజలకు నూతన ప్రజాస్వామిక విప్లవం శరణమని విశ్వసించాడని అన్నారు. కామ్రేడ్ జార్జి రెడ్డి ఎదుగుదలను ఓర్వలేక కొందరు మతోన్మాద శక్తులు 1972 ఏప్రిల్ 14న పథకం ప్రకారం కత్తులతో పొడిచి హత్య చేశారని అన్నారు. ఆయన మరిణించినప్పటికీ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నేటి వరకు దేశంలో విద్యారంగ సమస్యలపై పోరాడుతూ విద్యార్థుల పక్షాన నిలబడి పోరాడిందని అన్నారు. కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి సభలను ఏప్రిల్ 14 నుండి 20 వరకు దేశవ్యాప్తంగా సభలు సదస్సులు జరపాలని పి.డి.ఎస్.యు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా నేడు పోస్టర్ల ఆవిష్కరణ జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా కోశాధికారి కె.సోమశేఖర్,పట్టణ నాయకులు శివలోకేశ్,జయకర్,జానకి రామ్, కిరణ్,అభిరామ్,ఉపేంద్ర పాల్గొన్నారు.

## అర్బన్ కాలనీలో డ్రైనేజీ సౌకర్యం కల్పించాలి .

ఆత్మకూరు : ఆత్మకూర్ : పట్టణంలోని అర్బన్ కాలనీలో డ్రైనేజ్ సౌకర్యం కల్పించాలని కొత్త వీధిలైట్లు వేయాలని మంచినీటి సర పరా చేసే పైప్లైన్ల దగ్గర వాల్వుకు మరమ్మతులు చేయాలని సిపిఎం పార్టీ పట్టణ




కార్యదర్శి ఏ. రణధీర్, శాఖ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ సంబంధిత అధికారులను కోరారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా వచ్చిన సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ అర్బన్ కాలనీ శాఖ ఆధ్వర్యంలో ప్రజలతో సంతకాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అర్బన్ కాలనీ 1985లో ఏర్పడిందని కానీ ఈ మధ్యకాలంలోనే సిమెంట్ రోడ్లు వేయడం జరిగింది. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లు ఎత్తు ఉన్నాయి ఇండ్లు కిందికి ఉండడంతో చిన్నపాటి వర్షాలకే ఇండ్లలోకి నీళ్లు రావడం రోడ్లపై నీరు ఆగి చేపల చెరువును తలపించే విధంగా ఉన్నాయని వారు అన్నారు. కావున మున్సిపల్ అధికారులు ఇంటి పన్ను వసూల్లో పై చూపే శ్రద్ధను ప్రజలు ఎదుర్కొంటున్న కనీస మౌలిక వసతుల పరిష్కారం పై కూడా చూపాలని వారు అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి అర్బన్ కాలనీలో రేణుక ఇంటి నుంచి వడ్డే రమేష్ ఇంటి వరకు, హనుమక్క ఇంటి నుంచి మీరు వల్లి ఇంటి వరకు, మంగలి పద్మావతి ఇంటి నుంచి రైస్ మిల్ అలీషా కొరకు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, కాలనీలో కొత్తగా వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, కాల్ మీ ప్రజలకు మంచిని రోజులే పైప్లైన్ల దగ్గర ఉన్న వాల్వు లీక్ అవ్వడంతో మురికి నీరు వస్తా ఉంది కాబట్టి వాల్వు వెంటనే రిపేరు చేయాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ముందర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ధర్నా చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు జబి ఉల్లా, నాయకులు చిన్న వలి, హబీబ్,బక్కవలి మా భాష, తోపాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ కుట్ర.

(గోవుల మరణాలపై జరుగుతున్న ప్రచార ఖండించిన శ్రీశైలం ఎమ్మెల్యే)

(టీటీడి గోశాలలో గోవుల మరణాలంటూ వైసీపీ దుష్ప్రచారం. )

(పవిత్ర సంస్థపై అసత్యాలను ప్రచారం చేయడం సిగ్గుచేటు)

(శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ధ్వజం.)

: ఆత్మకూరు ( 12ఏప్రిల్ ) : గోవుల మరణాలపై జరుగుతున్న ప్రచారాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఖండించారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. తిరుమల



తిరుపతి దేవస్థానం గోశాలలో గోవుల మరణాలంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. దురుద్దేశపూరిత ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా, వాస్తవాలను టీటీడీ స్పష్టం చేసింది. తప్పుదోవ పట్టించేందుకు, రెచ్చగొట్టేందుకు వైసీపీ పురిగొల్పుతున్న తప్పుడు కథనాలను భక్తులు నమ్మొద్దు. రాజకీయ లబ్ధికోసం పవిత్ర సంస్థలపై అసత్యాలను ప్రచారం చేయడం సిగ్గుచేటు అని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ నాయకుడు, టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి గోవుల మరణాలపై తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని మండిపడ్డారు. అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వరస్వామి పై అనేక విమర్శలు చేసిన భూమన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారన్నారు. ఎక్కడో మరణించిన ఆవులను టిటిడి గోశాలలో మరణించాయని ప్రచారం చేస్తూ.. రాష్ట్రంలోని ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించి, అలజడులు సృష్టించేందుకు టిటిడి పై రోజుకో తప్పుడు విమర్శ చేస్తున్నారని ఆరోపించారు. భక్తులెవ్వరు వైసీపీ తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పిలుపునిచ్చారు.

## సాక్షి మీడియా ఎడిటర్ విలేకరులపై పోలీస్ కేసు విరమించుకోవాలి

వినతి పత్రం అందజేత

ఆలూరు : ఆలూరు పట్టణంలోని ఏపీయూడబ్ల్యూజే మీడియా ఆధ్వర్యంలో సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి మరియు ఆరు మంది పత్రిక విలేకరులపై పోలీసులు కేసు విరమించుకోవాలని ఏ ఎస్ ఐ చంద్రశేఖర్




కు మీడియా, పత్రిక విలేకరులు వినతి పత్రం అందజేశారు. జిల్లా నాయకులు శ్రీధర్, మండల అధ్యక్షులు ఐ న్యూస్ గోపాల్, ఉపాధ్యక్షులు స్వతంత్ర ఛానల్ వీరేష్, తాలూకా అధ్యక్షులు సురేంద్ర, సాక్షి విలేఖరి చంద్రబాబు, హెచ్ఎంటీవీ రిపోర్టర్ భీమా, టీవీ5 గోపాల్, సాయి చంద్ర, వీరేష్ సూర్య వెలుగు గోపాల్ , ఎస్ న్యూస్ కన్నా ,వీరేష్, జగదీశ్ రెడ్డి, హనుమేష్, హెడ్ కానిస్టేబుల్ జానీ వాకర్ పాల్గొన్నారు.

# న్యూక్లియస్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు.

### అధ్యాపకులకు,తల్లిదండ్రులకు రుణపడి ఉంటాము.

### విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించాలి.

### న్యూక్లియస్ కళాశాల వద్ద సంబరాలు.



NUCLEUS JUNIOR COLLEGES
PADMAVATHI NAGAR & SARASWATHI NAGAR, NANDYAL

SR.MPC

| S.NO | HALL TICKET | NAME | MARKS |
|---|---|---|---|
| 1 | 2522213122 | S.ANISA TABASSUM | 987/1000 |
| 2 | 2522212012 | S.NEELIMA | 984/1000 |
| 3 | 2522211428 | S.MAHAMMAD ARIF | 983/1000 |
| 4 | 2522214359 | N.YASHASWINI | 983/1000 |
| 5 | 2522214231 | P.ANJALI | 982/1000 |
| 6 | 2522214886 | B.SRIDEVI | 982/1000 |
| 7 | 2522210967 | Y.V.PABISTA REDDY | 981/1000 |

SR.BIPC

| S.NO | HALL TICKET | NAME | MARKS |
|---|---|---|---|
| 1 | 2522214913 | M.MOUNIKA | 983/1000 |
| 2 | 2522214207 | S.BHAVYA SREE | 982/1000 |
| 3 | 2522211237 | S.PRANAY KUMAR | 977/1000 |
| 4 | 2522214218 | C.SUNANDITHA | 977/100 |
| 5 | 2522211307 | J.V MADHU SREE | 977/1000 |
| 6 | 2522212748 | S.MAHEEN | 971/1000 |

SR.CEC

| S.NO | HALL TICKET | NAME | MARKS |
|---|---|---|---|
| 1 | 2522211402 | S.SADIYA SULTANA | 967/1000 |
| 2 | 2522214680 | S.KARISHMA | 955/1000 |

నంద్యాల : నంద్యాల పద్మావతీ నగర్ లోని న్యూక్లియస్ కళాశాలలో ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం జె.ఈ.ఈ., ఐ.పి.ఈ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎన్.వి.వాసుదేవరెడ్డి,ప్రిన్సిపల్ మురళీధర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి ఏటా న్యూక్లియస్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తూ కళాశాలకు మంచిపేరు తెస్తున్నారని అన్నారు.విద్యార్థులకు మంచి చదువు చెపుతున్న అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఇష్టపడి మంచి చదువులు చదివితే కళాశాలకు,దేశానికి,కన్న తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని అన్నారు.విద్యార్థులు కు ఫ్లాట్ ఫామ్ ఇంటర్ మీడియట్ అన్నారు.ఇక్కడినుంచి విద్యార్థులు తమకు ఇష్టమైన డిగ్రీ కానీ ,బి టెక్,కోర్సులలో ఇష్టమైన బ్రాంచ్ లు ఎన్నుకొని మంచి ఉద్యోగం సంపాదించాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు.విద్యార్థుల తల్లిదండ్రులు మాపై నమ్మకం పెట్టుకొని చూపించినందుకు మంచి విద్యతోపాటు మంచి ర్యాంకులు సాధించేందుకు మా వంతు కృషి చేశామని అన్నారు.న్యూక్లియస్ కళాశాలను ఆదరిస్తున్న నంద్యాల ప్రజలకు పేరు,పేరు న కృతజ్ఞతలు తెలిపారు.ఇంటర్ పరీక్షల ఫలితాలు వెలువడడంతో కళాశాల ఆవరణలో టపాకాయలు పేల్చి,విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు,విద్యార్థుల ఆనందానికి హద్దు లేకుండా పోయింది.మంచి అధ్యాపకులు,క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించవచ్చని న్యూక్లియస్ కళాశాల విద్యార్థులు నిరూపించారు.

## జాతీయ మూర్ఛ వ్యాధి దినోత్సవ ఉచిత వైద్య శిబిరం

### సాయి బాలాజీ నర్సింగ్ హెూమ్, హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి సంయుక్త నిర్వహణ

### వైద్య సేవలు అందించిన ప్రముఖ నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ వెంకటస్వామి




నంద్యాల. : శనివారం జాతీయ మూర్ఛ వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ సహకారంతో స్థానిక డేనియల్ పురం గేట్ దగ్గర ఉన్న సాయి బాలాజీ నర్సింగ్ హెూమ్, హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి సంయుక్త నిర్వహణలో ఉచిత మూర్ఛ వ్యాధి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కార్యదర్శి డాక్టర్ పనీల్, సాయి బాలాజీ నర్సింగ్ హెూమ్ నిర్వాహకులు డాక్టర్ హరినాథ రెడ్డి, యశోద ఆసుపత్రి నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ వెంకటస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ నంద్యాలలో పలువురు వైద్యులు వివిధ సందర్భాలు పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా దివ్యాంగులకు, వృద్ధాశ్రమాలలో ఉన్న వృద్ధులకు, దేశ రక్షణలో సైన్యం,వాయుసేన, నేవీలలో పనిచేస్తున్న సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు నంద్యాల ఐఎంఏ తరపున నంద్యాల పట్టణ వైద్యులు ఉచిత ఓపిడి సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. డాక్టర్ వెంకటస్వామి మాట్లాడుతూ మూర్ఛ లక్షణాలు కనిపించినప్పుడు సరైన పరీక్షలు చేయించుకుని వ్యాధి స్థాయిని నిర్ధారించి సరైన మందులు క్రమం తప్పకుండా వేసుకోవడం ద్వారా మూర్ఛ వ్యాధి నుండి వచ్చే సమస్యలను.నివారించవచ్చన్నారు. డాక్టర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ తమ ఆసుపత్రి తరపున వైద్య శిబిరాలు భవిష్యత్తులో కూడా నిర్వహించి పేదలకు సేవలు అందిస్తామని అన్నారు. డాక్టర్ వెంకటస్వామి దాదాపు 150 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మెదడు గ్రాఫ్ పరీక్షను(ఈ ఈ జి) ఉచితంగా నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు.ఈ వైద్య శిబిరం నిర్వహణలో బాలజీ నర్సింగ్ హెూమ్ సిబ్బంది మధు, ఖాదర్, యశోద ఆసుపత్రి బాబయ్య పాల్గొన్నారు.



## ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పై విరుచుకు పడ్డ

## - జిలా వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు పి.రాజు



రాయలసీమ న్యూస్ దేవనకొండ ఆలూరు: : కర్నూల్ లో డిఆర్ సి సమావేశం లో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి నియోజకవర్గం లో త్రాగు, సాగు నీటి సమస్యపై జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు,జిల్లాకలెక్టర్ కు వివరిస్తుంటే మధ్యలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి దూరి మైకు తీసుకొని ఇష్ట ను సరంగా అధికార, అహంకారం తో మా నాయకుని గురించి మాట్లాడితే ఎవరు కూడా చూస్తూ ఊరుకోమని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందనీ వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పి.రాజు హెచ్చరించారు..శనివారం పత్రిక ప్రకటనలు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలో ఆదోని నియోజకవర్గ ప్రజాలు తగిన గుణ పాఠం చెపుతారు అన్నారు. ఎమ్మెల్యేగా ఉండి వీధిలోరౌడీల్లా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల, : ఈ నెల 14 తేదీ రాజ్యాంగ రూపకర్త డా.బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సెలవు దినమైన సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ప్రజాస్వామ్యానికి పట్టం కట్టినది శ్రీమద్రామాయణం

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

కర్నూలు :- ప్రజల అభిమతం మేరకే దశరధుడు శ్రీరాముడిని రాజుగా ప్రకటించాడని, అలాగే సగర చక్రవర్తి కుమారుడైన అసమంజుడు రాజు కావడాన్ని ప్రజలు అంగీకరించని పక్షంలో ప్రజాభిప్రాయానికి విలువనిచ్చి తండ్రి సగరుడు తన కుమారుడిని రాజ్యం నుండే వేలి వేశాడని, ప్రజాస్వామ్యం యొక్క విలువలను చాటిన సద్గ్రంథం శ్రీమద్రామాయణం అని, యుగాలు మారినా తరాలు మారినా శ్రీమద్రామాయణానికి అంతటి ఆదరణ అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకుడు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బేతంచెర్ల మండలం వీరాయిపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లొ గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఆలయానికి విచ్చేసి సామూహిక కుంకుమార్చన చేశారు. అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతి ఇచ్చారు. మహిళలందరు కలిసి సామూహికంగా ఆవు కి గోపూజ చేశారు. శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై భానోజిరావు చేసిన ప్రవచనాలు భగవత్భక్తులను మంత్ర ముగ్దుల్ని చేశాయి. స్థానిక భజన మండలి వారి భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకుడు చంద్రశేఖర్, పురోహితుడు యంబాయి పవనయ్య, పూజారి తిరుమలేశ్వర రెడ్డి, భజన మండలి సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుంకన్న, శ్రీనివాసులు రెడ్డి, హనుమంతు రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి, చిన్నస్వామి రెడ్డి, రామేశ్వర రెడ్డితో పాటు పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ను నిర్వీర్యం చేస్తున్న ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ను సస్పెండ్ చేయాలి

### - యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు.




కర్నూలు : : పేద ప్రజల ఆరోగ్యాలతో వ్యాపారం చేస్తూ మోసం చేస్తూన్న వ్యక్తి పై విజిలెన్స్ ,ఎసిబి దాడులు చెయ్యలన్నారు.కమీషన్లకు హస్పటల్స్ తో కలసిపోయిన అవినీతి ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ ను తోలగించాలి .లేదంటే జిల్లా వ్యాపితంగా దశల వారిగ ఆందోళనలు బిర్లగేట్ నందు నిర్వహించిన మీడియా సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలో ఆరోగ్యశ్రీ సంబంధించిన హాస్పిటల్స్ నుండి బెడ్ ట్రింత్ నూ బట్టి మరియు ఆరోగ్యశ్రీ సక్రమంగా నడవడం లేదంటూ అవినీతికి పాల్పడుతున్నా ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ ను సస్పెండ్ చేసిన తర్వాత ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రతి నెల ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ఇంటికి వెళ్లి హాస్పటల్ మేనేజ్మెంట్లు డబ్బులు ఇవ్వడం జరిగింది. అందుకు సంబంధించిన ఆధారాలు కూడా మేము మీకు అందజేస్తామని తెలియజేస్తున్నాం. అలాగే ఆరోగ్యశ్రీ సంబంధించిన పేషెంట్ దగ్గర ఆరోగ్యశ్రీ వైద్యం డబ్బులు కాక హాస్పిటల్ వారు డబ్బులు వసూలు చేస్తు ఆరోగ్యశ్రీని సరైన మార్గంలో అమలు చేయక పోతే కూడా వారికి మద్దతు పలికి కమిషన్ తీసుకొని నిర్వహణ చేసే విషయంలో విఫలమైనారు. కావున తక్షణమే ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ ను తక్షణమే సస్పెండ్ చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో కలిసి వచ్చేటువంటి విద్యార్థి, యువజన సంఘాలను కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.

## అంగరంగ వైభవంగా వీర హనుమాన్ విజయ శోభాయాత్ర....



కర్నూలు : : ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిగే పరమ పవిత్రమైన "వీర హనుమాన్ విజయ శోభాయాత్ర" లో శ్రీరాముని బంటు, నిజమైన హిందూ కార్యకర్త అయిన హనుమంతుడు జన్మించిన సందర్భంగా నిర్వహించే ఈ "హనుమజ్జయంతి" చైత్ర శుద్ధ పౌర్ణమి రోజున విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఎటు చూసినా దాదాపుగా పదివేలమంది జైశ్రీరామ్... జైశ్రీరామ్... అన్న అన్న నినాదాలు చేసుకుంటూ... ఉరకలెత్తే యువకులు కాషాయం ధ్వజాలు, కండువాలు ధరించి కదం తొక్కారు. కర్నూలు పాత నగరం లలితా పీఠం నుంచి బుధవార పేటలోని ఓం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం వరకు ఈ శోభాయాత్ర కొనసాగింది. ఈరోజు ఇకనుంచి సాయంకాలం 5:00 గం.లకు విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు టి.సీ. మద్దిలేటి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకటరామయ్య, ఎర్రం విష్ణువర్ధన్ రెడ్డి, కోశాధ్యక్షులు సందడి మహేశ్వర్, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్, విశేష సంపర్క విభాగం కన్వీనర్ ప్రతాపరెడ్డి, గౌరవ పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, భా జ పా నాయకులు ఖగ్గోలు హరీష్ బాబు, వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి , దండు శేషు యాదవ్ , రాష్ట్ర టోలీ సభ్యులు గోరంట్ల రమణమరియు లలితా పీఠం వ్యవస్థాపకులు సుబ్బిస్వామి " మహా మంగళహారతి" చేసి ఈ" వీర హనుమాన్ విజయ శోభాయాత్ర" ను ప్రారంభించారు. ఈ శోభాయాత్ర పాత నగరం జమ్మి చెట్టు నుండి చిత్తారివీధి కూడలి, ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ మీదుగా పూల బజార్, మించిన బజార్, పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి, మీదుగా కొండారెడ్డి బురుజు , కాంగ్రెస్ కార్యాలయం, కోట్ల కూడలి మీదుగా కిడ్స్ వరల్డ్ నుండి వివేకానంద కూడలి మీదుగా బుధవారపేటలోని ఓం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంనకు చేరినది.ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ విభాగ్ కన్వీనర్ మీనుగ రాజేష్, నీలి నరసింహ, ఈపూరి నాగరాజు జిల్లా కార్యదర్శి, గోవిందరాజులు జిల్లా ఉపాధ్యక్షులు,%ణతీ%. లక్కిరెడ్డి అమరసింహారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, గూడూరు గిరిబాబు జిల్లా సహకార దర్శి, అయోధ్య శ్రీనివాసరెడ్డి జిల్లా కోశాధికారి, వెలగల సాయిరాం బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్, సాయి చామిరాజు, భగీరథ, గుజరాతి సురేష్, హరి, పరశురాం, రాము, కృష్ణ పరమాత్మ, శివకోటి చంద్రశేఖర్, దేవర పోగు రామకృష్ణ, జంపాల నవీన్, కటకం రామకృష్ణ, సంఘ రాంబాబు, కోరుకొండ సంజీవయ్య, సల్కాపురం బాబురావు, ఉపేంద్ర నాయక్, కమలాపురం సునీల్, శివపురం మణికంఠ, శివపురం నాగరాజు, రవీంద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు పట్టణంలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించుట

### (భారతీయ జనతా పార్టీ)



ఆత్మకూరు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి గారి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం, లో జాతీయ కార్యవర్గ సభ్యురాలు, శ్రీమతి మోమిన్ షబానాగారి ఆధ్వర్యంలో బస్తీ చలో కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలో. నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, చెట్లు నాటడం జరిగింది. అనంతరం హాస్పిటల్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తెలుసుకుని, వారి సమస్యలను ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని, తెలియజేయడం జరిగింది తర్వాత మహిళా కార్మికులకు , ఉచితంగా చీరలు పంపిణీ చేయడం జరిగింది. హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి హాస్పటల్ లోని, సమస్యలు తెలుసుకుని ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తానని ఈ సందర్భంగా వారికి తెలియజేయడం జరిగింది. హాస్పిటల్లో ప్రజలకు అందుతున్న 172 రకాల ఆరోగ్య సేవల్లో లోపం లేకుండా చూడాలని ఈ సందర్భంగా హాస్పటల్ సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఆత్మకూర్ రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు, వెంకటరామిరెడ్డి, రవీంద్రారెడ్డి, నూర్, మహేష్, వార్డు అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు.. అధైర్య పడొద్దు.. అండగా ఉంటా..

### అంగన్ వాడీ హెల్పర్ లు నియామకం లో ఎమ్మెల్యే ఆదిమూలం

### 8 మంది హెల్పర్లకు ఎమ్మెల్యే చే నియామక పత్రాలు పంపిణీ





కెవిబిపురం : నిచిక్కగా పనిచేసే అధికారులు ఎవ్వరికీ భయపడాల్సిన పని లేదని.. అలాంటి అధికారుల పక్షాన తాను గట్టిగా నిలబడతానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శనివారం పిచ్చాటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్యవేడు, పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 8 మంది అంగన్వాడి హెల్పర్లకు నియామక పత్రాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ అంగన్వాడి ఆయా పోస్టులు నియామకం పారదర్శకంగా జరిగిందన్నారు. పోస్టులు పొందిన వారి నుండి ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వద్దని.. తన పేరు చెప్పి డబ్బులు అడిగిన ఇవ్వద్దని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ క్రమంలో అధికారులకు ఎవరైనా ఫోన్ చేసి బెదిరింపులకు పాటుపడితే భయపడద్దని.. తన దృష్టికి తీసుకువస్తే వెంటనే ఉన్నతాధికారులు ద్వారా సమస్యను పరిష్కరిస్తానని.. ఎమ్మెల్యే భరోసా కల్పించారు. తనను ఎన్నికలలో ఓడించాలని కుట్రలు చేసిన వారే తనపై కుయుక్తులు పన్నుతున్నారని.. అయితే ఇలాంటి కుయుక్తులకు భయపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ వల్ల.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు పెట్టిన టికెట్ బిక్షతో, గౌరవ మంత్రి నారా లోకేష్ తనకు అందించిన సహకారంతో, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. అనంతరం సత్యవేడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 5 మందికి, పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ముగ్గురికి మొత్తం 8 మంది హెల్పర్ పోస్టులకు నియామక పత్రాలను ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు. చివరగా పిచ్చాటూరు మండలం నీరువాయి గ్రామానికి చెందిన నాగరాజ్ కు సమాచార హక్కు చట్టం జిల్లా కార్యదర్శి నియామక పత్రాన్ని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు, పిచ్చాటూరు సీడీపీఓ లు దేవ కుమారి, శోభారాణి, ఏఎంసీ మాజీ చైర్మన్ డి. ఇళంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పద్దు రాజు, ఎస్.ఎం సురేష్, మల్లిఖార్జున రెడ్డి, వాసు రెడ్డి, కేవీబీ పురం మండల మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం అయ్యప్ప జనార్ధన్ ప్రొఫెసర్ రమేష్ డిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు విజయకేతనం



P SRAVANI-2ND YEAR MPC
MARKS : 948/1000
HT NO: 2519241538

కెవిబిపురం : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా తిరుపతి జిల్లా కెవిబిపురం మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఫలితాల్లో విజయ దంకా మోగించినట్లు ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం 93 మంది విద్యార్థులకు 74 మంది ఉత్తీర్ణత సాధించినట్లు (80%) తెలిపారు. ఎంపీసీ విద్యార్థుల్లో పి హరిత 425, బైపిసి విద్యార్థుల్లో పి జ్యోత్స్న 419 ఎం ఈ సి లో వి చందన 375 సీసీ లో వి అనుష్క 429 అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో పి శ్రావణి 948, బైపీసీలో వి మనోరంజని 938, ఎం ఇ సి లో ఎస్ అను 774, సి ఈ సి లో టి ఉమా 740 అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి ఫలితాలు విద్యార్థులు సాధించినట్లు మోడల్ స్కూల్ చైర్మన్ ఏ సురేష్ రెడ్డి సైతం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు అధ్యాపకులు వారి వారి విధులు సక్రమంగా నిర్వహించే విధంగా ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి ప్రయాస పడుతున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ లో మంచి ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు టి లక్ష్మీపతి రవికుమార్ లు విద్యార్థులను అభినందించారు.

## కే వి బి పురం కేజీబీవీ ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం..!!

### మొదటి సంవత్సరం 94% రెండవ సంవత్సరం 100% ఫలితాలు..!!

### కేజీబీవీ విద్యార్థినులకు విద్యాశాఖ అధికారులు అభినందనలు

కెవిబిపురం : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం ఫలితాలను శనివారం ప్రకటించిన నేపథ్యంలో తిరుపతి జిల్లా కెవిబిపురం మండల కేంద్రంలోని కేజీబీవీ (కస్తూరిబా గాంధీ పాఠశాల) విద్యార్థినిలు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటారు. శనివారం కేజీబీవీ ప్రిన్సిపాల్ సుకన్య పత్రికా ప్రకటన చేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 34 మంది విద్యార్థులకు 32 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 94 శాతం మొదటి సంవత్సరంలో వచ్చినట్లు తెలిపారు. టీ. యామిని (417), టి. మేరీషా (404), వి. సుమలత ( 404), ఎన్. సంధ్య (392) మార్కులు సాధించి కస్తూరిబా గాంధీ పాఠశాల కు పేరు తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాల్లో 30 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా 100% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ సుకన్య వెల్లడించారు. ఎం. లక్ష్మి(880), బి. దివ్య ( 861), టి. దివ్యశ్రీ (829) మార్కులు సాధించి కేజీబీవీ కి మంచి పేరు తీసుకొచ్చినట్లు ప్రిన్సిపాల్ సుకన్య తెలిపారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదివే డ్రాప్ అవుట్స్ విద్యార్థినిలు మంచి ఉత్తీర్ణత సాధించడంతో కె వి బి పురం మండలం విద్యాశాఖ అధికారులు టి లక్ష్మీపతి రవికుమార్ మరియు జి సి డి ఓ అదే విధంగా ప్రిన్సిపాల్ సుకన్య అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లోమెరిసిన విలేకరి కూతురు తేజస్విని.



పీలేరు **రాయలసీమ న్యూస్ ఏప్రిల్ 12 :** శనివారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో మొదటి సంవత్సరం పరీక్షల ఫలితాల్లో కలికిరి శ్రీనివాసకళాశాల సీఈసీ విద్యార్థినీరాగిరెడ్డిపల్లి తేజస్విని 500 మార్కులకు గాను 476 మార్కులు సాధించి కలికిరిమండల టాపర్ గా నిలిచింది. తండ్రి నాగరాజు కలికిరి మండల విలేకరిగా పనిచేస్తూ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. కలికిరిమండలం సత్యాపురంకు చెందిన రగిరెడ్డిపల్లి నాగరాజు కుమార్తె రగిరెడ్డిపల్లి తేజస్విని. కలికిరి మండల టాపర్ గా రావడంతో కళాశాల మేనేజ్మెంట్, బంధువులు చుట్టుపక్కల గ్రామస్తులు తేజస్విని అభినందిస్తున్నారు.

# ఇంటర్‌లో భారీగా పెరిగిన ఉత్తీర్ణత

అమరావతి, : ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది. రెండో సంవత్సరం 83శాతం, మొదటి సంవత్సరం 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలను మంత్రి లోకేశ్ శనివారం ఉదయం 11గంటలకు విడుదల చేశారు. గత పదేళ్లలో ఎప్పుడూ లేనివిధంగా అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాదే నమోదైంది. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు నమోదు చేశారు. రెండు సంవత్సరాల్లోనూ బాలుర కంటే బాలికలే అత్యధికంగా ఉత్తీర్ణత సాధించి సత్తా చాటుకున్నారు. ద్వితీయ సంవత్సరంలో 80శాతం మంది బాలురు, బాలికలు 84శాతం, ప్రథమ సంవత్సరంలో బాలురు 66శాతం, బాలికలు 75శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. గ్రూపుల వారీగానూ ఈసారి ఉత్తమ ఫలితాలే వచ్చాయి. జిల్లాల వారీగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 93శాతం ఉత్తీర్ణతతో కృష్ణాజిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. గుంటూరు (91శ), ఎన్టీఆర్ (89%) జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక మొదటి సంవత్సరం ఫలితాల్లో కూడా తొలి మూడుస్థానాల్లో వరుసగా కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలే ఉండటం విశేషం. ఇక సెకండ్ ఇయర్‌లో 73శాతంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, ఫస్ట్ ఇయర్‌లో 54 శాతంతో చిత్తూరు జిల్లా అట్టడుగు స్థానాల్లో నిలిచాయి. ఇంటర్ ఒకేషనల్ ఫస్ట్ ఇయర్‌లో 62శాతం, సెకండ్ ఇయర్‌లో అత్యధికంగా 77శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తంగా అన్ని యాజమాన్యాల కాలేజీల్లోనూ గతేడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం భారీగా పెరిగింది.

### విద్యార్థులకు సీఎం అభినందనలు

ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గత దశాబ్ద కాలంలో ఉత్తీర్ణతలో అద్భుతమైన మెరుగుదల కనిపించడం ఆనందంగా ఉందన్నారు. తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, కేర్‌టేకర్ సిస్టమ్ వంటి గేమ్ ఛేంజింగ్ సంస్కరణలను విద్యారంగంలో తీసుకురావడం వల్లే విద్యార్థులు అద్భుతాలు ఫలితాలు సాధించారని చంద్రబాబు పేర్కొన్నారు.

### మే 12 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను మే 12 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు తెలిపింది. అలాగే అవే తేదీల్లో విద్యార్థులు ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలకు కూడా హాజరుకావచ్చని పేర్కొంది. ఈ నెల 15 నుంచి 22లోగా సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవడానికి గడువుగా పేర్కొది. అలాగే ఈ నెల 13 నుంచి 22 వరకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించింది.

### ప్రభుత్వ జూనియర్ కాలేజీల సత్తా

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు వచ్చాయి. గత దశాబ్దకాలంలో ఎన్నడూలేని విధంగా ఉత్తమ గణాంకాలు నమోదయ్యాయి. ఫస్టియర్ పరీక్షలకు 50,314 మంది హాజరవగా 23,799 మంది(47శ) పాస్ అయ్యారు. అలాగే రెండో సంవత్సరంలో 39,783 మందికి గాను 27,276 మంది(69%) ఉత్తీర్ణులయ్యారు. 2014 నుంచి పరిశీలిస్తే ప్రభుత్వ కాలేజీలకు ఇవే అత్యుత్తమ గణాంకాలు. 2024లో ఫస్టియర్‌లో కేవలం 38శాతం మంది, సెకండియర్‌లో 58శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు దోహదం చేశాయి. ఈ ఏడాది నుంచి ఇంటర్ బోర్డు విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేస్తోంది. మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించింది. 217 కాలేజీలకు ప్రిన్సిపాళ్లను నియమించింది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ఆధారంగా ఏ,బీ,సీ కేటగిరీలుగా వర్గీకరించి వెనకబడిన వారిపై ప్రత్యేక దృష్టిసారించారు. ఈ చర్యలతో ప్రభుత్వ కాలేజీల్లో ఉత్తమ ఫలితాలు నమోదయ్యాయి. ఈ విభాగంలో రెండో సంవత్సరంలో పార్వతీపురం మన్యం (81%), గుంటూరు(76%), అన్నమయ్య (76%)తో టాప్‌లో ఉండగా... విశాఖపట్నం(55%), అనకాపల్లి (61%), బాపట్ల(63%) అట్టడుగున ఉన్నాయి.

### మంత్రి లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఇంటర్ విద్యా సంవత్సరం ప్రారంభమైంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన వెంటనే జూనియర్ కాలేజీలపై సమీక్షించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు బ్యాగులు, నోట్‌బుక్స్ కూడా ఇచ్చారు. దీంతో అడ్మిషన్లు కూడా పెరిగాయి. 15వేల మంది అదనంగా ప్రభుత్వ కాలేజీల్లో చేరారు. ఉత్తీర్ణత శాతం కూడా పెరిగింది.

### ఫెయిలైనవారు నిరాశ పడొద్దు

ఇంటర్ ఫలితాలపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఇంటర్ ఫలితాలలో గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైనందుకు ఆనందంగా ఉంది. ప్రత్యేకించి ప్రభుత్వ, ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థల్లో మెరుగుదల కనిపించింది. ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థులు నిరాశ చెందకండి. దీనిని ఒక అడుగుగా భావించి మరింత కృషి చేసి మరింత బలంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం. ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు' అని లోకేశ్ పేర్కొన్నారు.

### అన్ని సబ్జెక్టుల్లో 98 శాతం.. ఇంగ్లీషులో 5 మార్కులే..!

ఇంటర్ మొదటి సంవత్సరంలో 98 శాతం మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరం సంస్కృతం (98), మ్యాథ్స్ 2ఏ (73), మినహా మిగిలిన అన్ని సబ్జెక్టుల్లోనూ 100 శాతం మార్కులొచ్చాయి. కానీ.. సెకండియర్ ఇంగ్లీషులో మాత్రం 5 మార్కులే వచ్చాయి. దీంతో ఆ విద్యార్థిని ఫెయిల్ అయింది. విజయవాడ పటమటకు చెందిన దండే రాజేశ్వరి.. నారాయణ ఏసీఈసీ క్యాంప్‌సలో ఇంటర్ చదివింది. ఫస్టియర్‌లో ఆమెకు 98 శాతం మార్కులు వచ్చాయి. ఇంగ్లీషులో 94 మార్కులు సాధించింది. సంస్కృతంలో 99, గణితం 1(ఎ)లో 75, 1(బీ)లో 75, ఫిజిక్స్‌లో 60, కెమిస్ట్రీలో 58 మార్కులు సాధించింది. కానీ.. సెకండియర్‌లో సంస్కృతంలో 98, గణితం 2(ఎ)లో 73, 2(బి)లో 75, ఫిజిక్స్‌లో 60, కెమిస్ట్రీలో 60 మార్కులు సాధించింది. ఇంగ్లీషులో మాత్రం ఐదు మార్కులే వచ్చినట్టు చూపించింది. దీంతో మొత్తం 892 మార్కులు సాధించినప్పటికీ ఆమె ఫెయిల్ అయింది. బాగా చదివే ఆమెకు ఇంగ్లీషులో ఐదు మార్కులే రావడంతో కన్నీరుమున్నీరవుతోంది.

# ఉచిత న్యాయ సేవ సదస్సు కార్యక్రమం



రామగిరి : సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై చట్టపరిధిలో మహిళల హక్కుల గురించి అవగాహన సమావేశాన్ని ఏర్పాటుచేసిన మహిళ శక్తి సమైక్య, ఉప అధ్యక్షురాలు కాంతమ్మ , ప్రధాన కార్యనిర్వహణ అధికారి బి కాంచన ఆధ్వర్యంలో రామగిరి మండలం ఎం సి పల్లి గ్రామం శనివారం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ త్రాగుడు, గృహహింస, మహిళల అనారోగ్యాల పట్ల మహిళలకు అవగాహన కల్పించారు.మహిళల సమస్యల పరిష్కారం కోస మహాశక్తి సొసైటీ నీ సంప్రదించి పరిష్కార మార్గం వైపు ముందుకు వెళ్లాలని టింబక్ ప్రోగ్రాం అసోసియేట్ రవళి సిబ్బంది పేర్కొన్నారు.చట్టాలపై అవగాహన కల్పిస్తూ, హింసకు గురవుతున్న ప్రతి మహిళ చట్టం ద్వారా ఎలా రక్షణ పొందవచ్చునని కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు తెలియజేయడం జరిగింది.ఉచిత న్యాయ సేవా సదస్సులో పాల్గొన్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. కార్యక్రమానికి టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ ,హాజరు కాగా, పాలకవర్గ కమిటీ సభ్యులు అలాగే సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## టీటీడీ గోశాలపై భూమన కరుణాకర్ రెడ్డి
# ఆరోపణలు అర్ధరహితం, నిరాధారం

**వెంకటేశ్వర స్వామి నల్లరాయి పీకేస్తే పోతుందని గతంలో కరుణాకర్ రెడ్డి మాట్లాడలేదా ?**

**తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టాలన్నదే వైసీపీ కుట్ర**

**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



విజయవాడ : తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టాలన్నదే వైసిపి కుట్ర, అందులో భాగంగానే వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ గోశాలపై నిరాదార ఆరోపణలు చేస్తున్నారు. టీటీడీ గోశాలపై భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు అర్థరహితం, నిరాధారం. ఎక్కడో వేరే ప్రాంతంలో చనిపోయిన గోవుల ఫోటో చూపించి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైసీపీకి తప్పుడు ప్రచారం చేయడం కొత్త కాదు, గతంలో పింక్ డైమండ్ పై తప్పుడు ప్రచారం చేశారు, అధికారంలో ఉన్న గత ఐదేళ్లు ఏం తేల్చలేకపోయారు. తాను నాస్తికుడినని చెప్పుకున్న భూమన కరుణాకర్ రెడ్డి తన కుమార్తె వివాహం క్రిస్టియన్ పద్ధతిలో జరిపించారు. ఇక ఆయనకు వెంకటేశ్వరస్వామి మీద ఏమి విశ్వాసం ఉన్నట్టు? వెంకటేశ్వర స్వామి నల్లరాయి పీకేస్తే పోతుందని గతంలో కరుణాకర్ రెడ్డి మాట్లాడలేదా? ఆయన ఇవాళ టీటీడీ గోశాలపై మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఆవులకు జియో టాకింగ్ చేయలేదనేది పచ్చి అబద్ధం. గోశాలలో 2,668 ఆవులకు జియో టాకింగ్ చేసి బర్త్ అండ్ డెత్ రిజిస్టర్ పగడ్బందీగా నిర్వహిస్తున్నాం. పాత గణంకాల ప్రకారం వృద్ధాప్యం, పలు అనారోగ్య సమస్యల వల్ల నెలకు 10 ఆవులు చనిపోతున్నాయి.సహజంగా మరణించిన మనుషులకే పోస్టుమార్టం చేయరు, ఇక సహజంగా మరణించిన ఆవులకు పోస్టుమార్టం ఎందుకు చేస్తారు? తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టాలన్నదే వైసీపీ కుట్ర, ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పి వైసిపి మారలేదు. టీటీడీ పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. వైసీపీ నేతలు ఇకనైనా అసత్య ప్రచారం మానుకోవాలి.

# మన బతుకులు మార్చేందుకు ఉద్యమ జెండా

సరిగ్గా పాతికేండ్ల క్రితం ఉమ్మడి ఏపీలో తెలంగాణది తిండికి కూడా తన్లాడే పరిస్థితి. శోకమే తప్ప, సంతోషం ఎరుగని జీవితాలు. కూడుకు కూడా నోచుకోని కటిక దరిద్రం. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పాలకులు వచ్చారు, పోయారే తప్ప తెలంగాణ బిడ్డల స్థితిని మార్చలేదు. బతుకులు భారమై, జీవచ్ఛవంలా మారి జీవి విడవడం తప్ప మరో దిక్కులేని పరిస్థితి. సరిగ్గా పాతికేండ్ల క్రితం ఉమ్మడి ఏపీలో తెలంగాణది తిండికి కూడా తన్లాడే పరిస్థితి. శోకమే తప్ప, సంతోషం ఎరుగని జీవితాలు. కూడుకు కూడా నోచుకోని కటిక దరిద్రం. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పాలకులు వచ్చారు, పోయారే తప్ప తెలంగాణ బిడ్డల స్థితిని మార్చలేదు. బతుకులు భారమై, జీవచ్ఛవంలా మారి జీవి విడవడం తప్ప మరో దిక్కులేని పరిస్థితి. రెక్కాడినా డొక్కాడని బతుకులు. కష్టం చేసేందుకు ఒంట్లో సత్తువ ఉన్నా.. దున్నేందుకు భూములే లేని పరిస్థితి. ఉన్నంతలో ఎవుసం చేద్దామంటే నీళ్లు ఉండవు. చెమట చుక్కే పెట్టుబడి.. అప్పులు, ఆర్తనాదాలే రాబడి. చెట్టుకొకరు, పుట్టకొకరు లెక్కన వలస పక్షుల్లాంటి బతుకులు తెలంగాణ బిడ్డలవి. ఆకలిచావులు, ఆత్మహత్యలతో చరిత్రగర్భంలో తెలంగాణ కలిసిపోయే దిశగా సాగుతున్న సమయంలో తెలంగాణ గాథల్లో నుంచి, ప్రజల బాధల్లో నుంచి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పురుడుపోసుకుంది. తెలంగాణ ప్రజల దుస్థితిని చూసి చలించిపోయిన కేసీఆర్.. ఎత్తుకున్నారు. ఒకవైపు ప్రజా ఉద్యమాలు.. మరోవైపు రాజకీయ ఉద్యమం చేశారు. రాజీనామాలే అస్త్రంగా, ఉప ఎన్నికలే శస్త్రంగా చేసుకొని ముందుకుసాగారు. తెలంగాణ వద్దన్న వాళ్లతోనే 'జై తెలంగాణ' అనిపించారు. మిలియన్ మార్చ్, సాగరహారంతో తెలంగాణ కాంక్షను ఢిల్లీకి తెలిసేలా చేశారు. సకలజనుల సమ్మెతో తెలంగాణ బిడ్డల సెగ ఢిల్లీ పాలకులకు తగిలేలా చేశారు. తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి 2009 నవంబర్ 29న ఆమరణ దీక్షకు పూనుకున్నారు. ఎక్కని మెట్టు.. తొక్కని కడప లేదన్నట్టు%ౌ% జాతీయ పార్టీలన్నింటినీ ఏకం చేశారు. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేశారు. చాలా మంది తమ లక్ష్యాన్ని ముద్దాడాక రిలాక్స్ అయిపోతారు. ఏం చేయాలో తెలియక చేరాల్సిన గమ్యాన్ని మర్చిపోతారు. కానీ, కేసీఆర్ అలా కాదు. తెలంగాణ సిద్ధించక ముందే, మలి దశ ఉద్యమం జరుగుతున్న సమయంలోనే తెలంగాణ వస్తే పరిశ్రమలు తరలిపోతాయన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ పెద్దపెద్ద టెక్ కంపెనీల సీఈవోలతో సమావేశమై తమ పారిశ్రామిక విధానాన్ని ప్రకటించారు. విద్య, వైద్యం తదితర ముఖ్యమైన రంగాల్లో ఏ విధంగా ముందుకువెళ్లాలనే విషయమై సుదీర్ఘంగా సమాలోచనలు జరిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ఆగం కాకూడదని తన ఆలోచనలకు ఆచరణరూపం ఇవ్వాలని ఉద్యమకారుడే పాలకుడి అవతారమెత్తారు. ఎన్నో పథకాలు, పనులు చేసి, స్వరాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి పరిగెత్తించి, తెలంగాణ బిడ్డలు పాలితులే కాదు, పాలకులు కూడా అని చాటిచెప్పారు. తెలంగాణ అగమైపోతదని నవ్వినోళ్ల నోళ్లు మూయించారు. పరాయి పాలనలో ఆగమై, కాటికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన తెలంగాణను అనతికాలంలోనే అభివృద్ధికి నిలయంగా మార్చారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో మారుమూల ప్రాంతాల్లోని తండాలు, గూడేలోని గల్లీ గల్లీకి సీసీ రోడ్లు వచ్చాయి. కంపచెట్ల స్థానంలో హరితహారం మొక్కలు మొలిచాయి. బడులు, గుడులు, గోపురాలు, పల్లెప్రగతి వనం లాంటి అనేక సౌకర్యాలు కేసిఆర్ కల్పించారు. ఆఖరి మజిలీ కోసం వైకుంఠధామాలు నిర్మించారు. మిషన్ భగీరథతో తెలంగాణ ఆడబిడ్డలకు నెత్తిన బిందెను మోసే భారం లేకుండా చేశారు. ఆగమైన వ్యవసాయాన్ని గాడిన పెట్టేందుకు కేసీఆర్ అనేక వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టారు. దున్నేవాడిదే భూమి అనే నినాదాన్ని నిజం చేస్తూ పోడు పట్టాలు పంచిపెట్టారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కట్టి నీళ్ల వసతి కల్పించారు. 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా చేశారు. రైతుబంధుతో పెట్టుబడి కష్టాలు తీర్చారు. దాంతో ఒకనాడు ఆకలితో అలమటించిన తెలంగాణలో పుట్లకు పుట్లు వడ్లు పండింది. ఆకలిచావులు లేని, ఆత్మహత్యలు లేని తెలంగాణ సాకారం అయింది. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, అంగన్వాడీలో పౌష్టికాహారం అందించడంతో గర్భిణులు, తల్లీబిడ్డల చావులు తగ్గాయి. పాలు లేక కల్లు తాగించే దుస్థితి లంబాడా తల్లులకు తప్పింది. గురుకులాలను 1000కి పెంచడంతో తెలంగాణ బిడ్డలు బడిబాట పట్టారు. టీఎస్ ఐపాస్ లాంటి విధానాలతో రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారింది. సాగు భూమి 131 లక్షల ఎకరాల నుంచి 268 లక్షల ఎకరాలకు పెరిగింది. సమైక్య పాలకుల ఏలుబడిలో 68 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 2023 నాటికి అది 3.5 కోట్ల టన్నులకు పెరిగింది. తెలంగాణ స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 2014లో 7,778 మెగావాట్లుగా ఉంటే ఇప్పుడు అది 18,567 మెగావాట్లకు ఎగబాకింది. సమైక్య పాలనలో ఆరేడు దశాబ్దాల్లో కేవలం 41 రిజర్వాయర్లు కడితే.. పదేండ్లలో వాటి సంఖ్య 157కు పెరిగింది. దాంతో తెలంగాణవ్యాప్తంగా భూగర్భ జలాలు పెరిగాయి. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్‌ను తరిమికొట్టారు. చేప పిల్లల పంపిణీతో మత్స్య సంపద, గొర్రె పిల్లల పంపిణీతో పశుసంపద పెరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ అమలు చేసిన పథకాలు కోకొల్లలు. కానీ, మార్పు అంటూ వచ్చిన కాంగ్రెస్ మాయలో పడ్డ తెలంగాణ ప్రజలు ఇప్పుడు అరిగోస పడుతున్నారు. రేవంత్ సర్కార్ వచ్చాక ఒక ఏడాదిలోనే పరిస్థితి తలకిందులైంది. అభివృద్ధి, సంక్షేమం నిలిచిపోయి ప్రజలు ఆగమవుతున్నారు. తెలంగాణ బిడ్డలు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఫుడ్ పాయిజన్లతో విద్యార్థులు దవాఖానల పాలవుతున్నారు. మూసీ, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చిన కాంగ్రెస్ సర్కార్.. ఇప్పుడు రియల్ మాఫియా కోసం మూగజీవాల గూళ్లు కూల్చుతున్నది. నీళ్లు లేక గ్రామాల్లో పంటలు ఎండుతున్నాయి. తాగునీళ్లు లేక తెలంగాణ గొంతెండుతున్నది. సరిగ్గా పాతికేండ్ల క్రితం ఉమ్మడి ఏపీలో ఉన్న పరిస్థితులే ఇప్పుడు బీఆర్ఎస్ రజతోత్సవాలు జరుపుకొంటున్న వేళ తెలంగాణలో ఉన్నాయి

# ఇంటర్ లో 'ఎంజేపీ' ప్రభంజనం

**సెకండ్ ఇయర్ లో 98 శాతం**
**ద్వితీయ సంవత్సర పరీక్షలకు**
**1,608 మంది విద్యార్థులు హాజరు..**
**1,578 మంది విద్యార్థులు ఉత్తీర్ణత**
**ఫస్ట్ ఇయర్ 92.40 శాతం ఫలితాలు రాక**
**మొదటి సంవత్సర పరీక్షలకు 1,925**
**మంది విద్యార్థులు హాజరు 1,779 మంది ఉత్తీర్ణత**
**ఫస్ట్, సెకండియర్ కలిపి 2 కళాశాలల్లో 100 శాతం రిజల్ట్**
**సెకండియర్ ఇయర్ లో 7 కళాశాల్లో వంద శాతం ఫలితాలు**
**ఫస్ట్ ఇయర్ లో 2 కళాశాల్లో హండ్రెడ్ పర్సంటేజీ**
**రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు**
**కంటే ఎంజేపీ ఫలితాలే అత్యుత్తమం**
**ప్రభుత్వ పరిధిలోని రెసిడెన్షియల్**
**కళాశాల్లోనూ ఎంజేపీదే అగ్రస్థానం**
**ఫలితాలపై మంత్రి సవిత హర్షం**
**అధ్యాపకులకు, విద్యార్థులకు మంత్రి అభినందనలు**

అమరావతి : ఇంటర్ మీడియట్ ఫలితాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సెకండ్ ఇయర్ లో 98 శాతం, ఫస్ట్ ఇయర్ లో 92.40 శాతం మేర ఫలితాలు సాధించారు. రాష్ట్రంలో మిగిలిన ప్రభుత్వ జూనియర్, ఇతర రెసిడెన్షియల్ కళాశాలల కంటే ఎంజేపీ విద్యార్థులు మెరుగైన ఫలితాలతో ముందంజలో నిలిచారు. రాష్ట్ర ఫలితాల కంటే ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడం విశేషం. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఏపీ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను ఒకేసారి విడుదల చేసిన చేసిన విషయం విధితమే. ఈ ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలలు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యుత్తమ రిజల్ట్స్ సాధించాయి. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 18 ఎంజేపీ కళాశాలలకు విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 1,608 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 1,578 మంది ఉత్తీర్ణులయ్యారు. 30 మంది మాత్రమే ఫెయిలయ్యారు. ఇంటర్ సెకండియర్ లో ఉత్తీర్ణత శాతం 98 శాతంగా నమోదయ్యింది. సెకండ్ ఇయర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు గాను బి. దివాకర్ అనే విద్యార్థి 984 మార్కులు, బైపీసీలో కె.కవితాభాయి 982 మార్కులు సాధించారు. మొదటి సంవత్సర పరీక్షలకు 1,925 మంది హాజరుకాగా, వారిలో 1,779 మంది ఉత్తీర్ణులయ్యారు. 146 మంది ఫెయిల్ కాగా, మొదటి సంవత్సర పరీక్షల్లో 92.40 శాతం మేర ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మార్కులకు గానూ ఎం.మనోజ్ కు 463 మార్కులు రాగా, బైసీపీలో 440 మార్కులకు జి.మేఘన, జి.దస్తగిరి, సీహెచ్ రాణి 435 మార్కులు సాధించారు.



### 2 కళాశాలల్లో 100 శాతం రిజల్ట్

ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి రెండు ఎంజేపీ బీసీ జూనియర్ కళాశాలు వంద శాతం ఫలితాలు రాబట్టాయి. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) ఎంజేపీ కళాశాలలకు చెందిన విద్యార్థులంతా ఫస్ట్, సెకండ్ ఇంటర్ లో వంద శాతం మేర ఉత్తీర్ణులయ్యారు.

### ఇంటర్ సెకండ్ లో 7 కళాశాలలో వంద శాతం రిజల్ట్

ఇంటర్ సెకండ్ ఇయర్ లో 18 కళాశాలలకు గాను 7 కళాశాలల్లో వంద శాతం మేర ఫలితాలు వచ్చాయి. ఇంటర్ సెకండియర్ పరీక్షలకు హాజరైన కోట(బాలురు), గుడిబండ(బాలికలు), బేతమచర్ల(బాలురు), నెరవాడ(బాలికలు), సోడం(బాలురు), దొరవారిసత్రం(బాలురు), నెల్లిమర్ల(బాలికలు)కు చెందిన ఎంజేపీ జూనియర్ కళాశాలల విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు.

### ఫస్ట్ ఇంటర్ లో 2 కళాశాలల్లో వంద శాతం ఫలితాలు

ఫస్ట్ ఇంటర్ లో రెండు ఎంజేపీ కళాశాల విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు హాజరైన శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు.

### రాష్ట్ర సగటు ఫలితాలు కంటే అత్యుత్తమం

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే... ఫస్ట్ ఇంటర్ లో 70 శాతం ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాలు 92.40 శాతం మేర ఫలితాలు సాధించాయి. ఇంటర్ సెకండియర్ లో రాష్ట్ర వ్యాప్తంగా 83 శాతం మేర ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాల విద్యార్థులు 98 శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం.

### ఎంజేపీ బీసీ విద్యార్థుల సత్తా...

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, ఏపీఆర్జీసీ, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాలు పరిశీలిస్తే...ఎంజేపీ బీసీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. సెకండ్ ఇంటర్ లో ఎంజేపీ బీసీ కళాశాలలు 98 శాతం మేర ఫలితాలతో అగ్రస్థానంలో నిలిచాయి. ఏపీఆర్జేసీ 96 శాతం, సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ కళాశాలు 94 శాతంతో రెండు మూడు స్థానాల్లో నిలిచాయి. ఏపీ ట్రైబల్ ఫెల్ఫేర్ రెసిడెన్షియల్ 91 శాతం, కేజీబీవీలు 84 శాతం, మోడల్ స్కూళ్లు 82 శాతం, ప్రభుత్వ కళాశాలలు 69 శాతంతో తరువాత స్థానాల్లో నిలిచాయి.

### మంత్రి సవిత అభినందనలు

ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఎంజేపీ బీసీ కళాశాలు ఫలితాలు సాధించాయన్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) ఎంజేపీ కళాశాలు వంద శాతం ఫలితాలు సాధించాయన్నారు. ఇంటర్ సెకండియర్ లో 7 కళాశాలలు, ఫస్ట్ ఇయర్ లో 2 కళాశాలల విద్యార్థులు వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థుల విద్యకు ఎంతో ప్రాధాన్యమిస్తోందని, సీఎం చంద్రబాబు ఆశయాలు నెరవేర్చేలా ఇంటర్ లో ఫలితాలు రాబట్టినందుకు ఆమె ఆనందం వ్యక్తంచేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో విశేష కృషి చేసిన ఎంజేపీ బీసీ అధ్యాపకులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి, విద్యార్థులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు.

# ఐదేళ్లపాటు భూమన, వైవీ సుబ్బారెడ్డి శ్రీవారిని దోచుకున్నారు

- టీటీడీ గోశాలపై భూమన అసత్య ఆరోపణలతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి
- భూమనకు దమ్ముంటే గోశాలకు వచ్చి తన ఆరోపణలు నిరూపించాలి
- ఆరోపణలు నిరూపించలేకపోతే భూమన రాజకీయ సన్యాసం తీసుకునే దమ్ముందా?
-గోశాలలో భూమన వ్యాఖ్యలు నిరూపిస్తే నేను నా పదవులకు రాజీనామా చేస్తా
-జగన్ ఏనాడూ హిందూధర్మాన్ని గౌరవించలేదు, ఆచరించలేదు
-భూమన వ్యాఖ్యలను ఖండించి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు




అనంతపురం : ప్రపంచవ్యాప్తంగా ఉన్న కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలను టీటీడీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి దెబ్బతీశాడని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో టీటీడీ పవిత్రతను మంటగలిపారని, శ్రీవారి భక్తులు వైసీపీ పాలనను అసహ్యించుకున్నారని వ్యాఖ్యానించారు. టీటీడీ గోశాలలో 100 గోవులు మృతిచెందాయని భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేసి టీటీడీ పవిత్రతను దెబ్బతీయాలను ప్రయత్నం చేయడం శ్రీవారి భక్తులను అవమానించడమేనని తెలిపారు. శ్రీవారిని అడ్డుపెట్టుకుని టీటీడీని అడ్డగోలుగా దోచుకుని, శ్రీవారి సంపదను కొల్లగొట్టి, రోజుకు వందలాది టిక్కెట్లను అమ్ముకుని, ఎర్రచందనం స్మగ్లింగ్ చేసిన భూమన కరుణాకర్ రెడ్డి నేడు హిందూధర్మం, సనాతనధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతపురంలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ..టీటీడీ మాజీచైర్మన్, వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి టీటీడీని అప్రతిష్టపాల్జేసే విధంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా, మతవిద్వేషాలను రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యానించాడు.టీటీడీ గోశాలలో 100కు పైగా గోవులు మృతిచెందాయని అసత్య ఆరోపణలు చేశాడు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక టీటీడీ పవిత్రతను దెబ్బతీయాలని భూమన ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. గత ఐదేళ్లలో టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగింది, భక్తులు ఛీదరించుకునేలా భూమన, వైవీ సుబ్బారెడ్డి వ్యవహరించారు.అనేక అవకతవకలు, కుంభకోణాలు, డాలర్లమాయం, టిక్కెట్లు అడ్డగోలుగా అమ్ముకుని కోట్లు ఆర్జించడం వంటి చర్యలకు పాల్పడ్డారు.బీఆర్ నాయుడు నాయకత్వం, సీఎం సూచనలు, సలహాల మేరకు టీటీడీ పరువు, ప్రతిష్టలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నారు. భక్తులకు అనేక సౌకర్యాలు మెరుగుపరుస్తున్నాం. భూమన ప్రెస్ మీట్ లో చూపించిన మృతిచెందిన గోవుల ఫోటోలు టీటీడీ గోశాలకు చెందినవి కావు.నిన్న గోశాలను సందర్శించిన భక్తులు గోశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈఓ, ఏఈఓ, చైర్మన్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గోవుల యోగక్షేమాలు చూసేందుకు 266 మంది సిబ్బంది పనిచేస్తున్నారు.జనన, మరణాల లెక్కలను కరుణాకరరెడ్డి వస్తే చూపిస్తాం. జియో ట్యాగింగ్ లేదని చెప్పిన భూమన వస్తే మేం కళ్లకు కట్టినట్లు చూపిస్తాం.ఒంటిమిట్ట కోదండరాముడి కళ్యాణం అంగరంగ వైభవంగా జరగడాన్ని చూసి వైసీపీ నేతలు జీర్ణించుకోలేక భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా అసత్య ఆరోపణలు చేశారు.వైసీపీ నేతలకు కులాలు, మతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం అలవాటే. ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణాన్ని కన్నులపండుగగా నిర్వహించాం, భక్తులకు మంచి సౌకర్యాలు ఏర్పాటు చేశాం, దీన్ని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేక భక్తులను అయోమయానికి గురిచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.తిరుమల కొండపై నల్లరాయి తప్ప ఏమీ లేదు, దాన్ని పెకిలిస్తాను, నల్లరాయికి మొక్కాల్సిన అవసరం లేదు, చెప్పులు వేస్తాను అని అన్న భూమనకు శ్రీవారిపై భక్తి ఉందా? ఇతను ఈరోజు సనాతన ధర్మం, హిందూధర్మం, ఆధ్యాత్మికంగా మాట్లాడడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే.టీటీడీ చైర్మన్ గా పనిచేసిన భూమన దేవుడిని అడ్డుపెట్టి డబ్బులు సంపాదించాడు. చైర్మన్ స్థానంలో ఉండి రోజుకు కొన్ని వందల టిక్కెట్లు అమ్ముకున్నారు. అక్రమాలకు పాల్పడ్డారు. భూమన, భూమన కొడుకు చిత్తూరుజిల్లాలో ఎర్రచందనం స్మగ్లింగ్ ఓ వైపు, శ్రీవారిని అడ్డుపెట్టి టీటీడీని కొల్లగొట్టారు. జగన్మోహన్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి తమ కుటుంబాల్లో జరిగే కార్యక్రమాలను ఏ మత సాంప్రదాయంలో చేశారో సమాధానం చెప్పాలి. నేటికీ ఇతర మతాల సాంప్రదాయంలోనే నడుస్తున్నారు.జగన్ సీఎంగా ఉన్నప్పుడు టీటీడీ ఎంత అప్రతిష్టపాలైందో భక్తులే వీడియోలలో చెప్పారు.చంద్రబాబు సీఎంగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రక్షాళన మొదలుపెట్టాం, సామాన్య భక్తులకు శ్రీవారిని అందుబాటులోకి తెచ్చాం.వైసీపీ పాలనలో టీటీడీలో తెచ్చిన మార్పులు ఏంటి? భక్తుల సౌకర్యాల కోసం ఏమైనా మార్పులు తెచ్చారా? లేదు.టీటీడీలో తెచ్చిన సంస్కరణలన్నీ ఎన్టీఆర్, చంద్రబాబుగారు సీఎంగా ఉన్నప్పుడు తీసుకున్నవే..లేనిపోని కుట్రలు, కుతంత్రాలతో టీటీడీపై అసత్య ప్రచారాలను భూమన చేస్తున్నారు, భక్తులను అయోమయానికి గురిచేయడం దారుణం.భూమన వ్యాఖ్యలపై తిరుమల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నాం....కనీసం రానున్న కాలంలో అయినా భూమన టీటీడీ గురించి మాట్లాడే ముందు నాలుక దగ్గరపెట్టుకుని మాట్లాడాలి.నిన్న ప్రెస్ మీట్ పెట్టి, ఆ వీడియోను ఈరోజు భూమున ఎందుకు డిలీట్ చేశాడు? టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయిన విషయాన్ని భూమన నిరూపించే దమ్ముందా? నిరూపిస్తే నేను టీటీడీ మెంబర్ పదవి, మడకశిర శాసనసభ్యుడి పదవికి రాజీనామా చేస్తాం...నిరూపించలేకపోతే భూమన రాజకీయ సన్యాసం చేస్తాడా?వైసీపీ వాళ్లు టీటీడీపై చేస్తున్న ఆరోపణలు, అసత్య ప్రచారాలను భక్తులెవరూ నమ్మవద్దని, వైసీపీ నేతలు చెప్పిన విధంగా టీటీడీలో ఎప్పటికీ జరగవు.చంద్రబాబు హిందువులతో పాటు ఇతర మతాలకు చెందిన వారిని కూడా అంతే గౌరవిస్తారు, ప్రేమిస్తారు.గతంలో జగన్మోహన్ రెడ్డి ఏనాడైనా ఒంటిమిట్ట కోదండరామాలయంలో సతీసమేతంగా పట్టువస్త్రాలు సమర్పించాడా? హిందూసాంప్రదాయాలను గౌరవించారా?ఒంటిమిట్టను మరో భద్రాచలం చేయాలని చంద్రబాబుగారు భావిస్తే, దాని విలువను జగన్ దిగజార్చాలని ప్రయత్నించాడు.జగన్ పాలనలో అనేక క్రైస్తవ మిషనరీలు, పాస్టర్లపై దాడులు, హత్యలు జరిగాయి, ఆస్తులు దోపిడీకి గురయ్యాయి. చంద్రబాబుగారి పాలనలో అన్ని మతాలను గౌరవించారు... భూమన వంటి దుర్మార్గులు చేస్తున్న అసత్య ప్రచారాలను శ్రీవారి భక్తులెవరూ నమ్మవద్దని కోరుతున్నాను అని ఎం.ఎస్.రాజు కోరారు.

# సమ్మర్ స్పెషల్ - విశాఖ నుంచి 42 రైళ్లు

**విశాఖ నుంచి బెంగళూరు, తిరుపతి, కర్నూలుకి 42 వేసవి ప్రత్యేక రైళ్లు - ఏప్రిల్ 13 నుంచి మే నెలాఖరు వరకు అందుబాటులో ఈ రైళ్లు**

అమరావతి : వేసవి రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లను నడిపేందుకు సిద్ధమైంది. విశాఖ -బెంగళూరు, విశాఖపట్నం - తిరుపతి, విశాఖపట్నం - కర్నూలు సిటీ మధ్య మొత్తం 42 వేసవి వీక్లీ ప్రత్యేక రైళ్లను నడపనుంది. ఏప్రిల్ 13 నుంచి మే నెలాఖరు వరకు ఈ రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. విశాఖపట్నం - బెంగళూరు (14): విశాఖపట్నం - బెంగళూరు (ట్రైన్ నం.08581/08582) ఆదివారం, తిరుగు ప్రయాణంలో సోమవారాల్లో ఈ రైలు అందుబాటులో ఉంటుంది. దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడురు, రేణిగుంట, జోలార్‌పేట్, కుప్పం, బంగారుపేట, కృష్ణరాజపురం స్టేషన్లలో ఆగుతుంది. 2ఏసీ, 3ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్‌లు ఉంటాయి. విశాఖపట్నం - తిరుపతి (14): విశాఖపట్నం నుంచి తిరుపతికి (08547) ప్రతి బుధవారం, తిరుగు ప్రయాణంలో (08548) గురువారాల్లో ఈ రైలు అందుబాటులో ఉంటుంది. దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, విజవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్లలోఆగుతుంది. 2ఏసీ, 3ఏసీ, జనరల్ కోచ్‌లు ఉంటాయి.

రైల్వే శాఖ కీలక నిర్ణయం - ఇక ఆ రైళ్లు సికింద్రాబాద్ వెళ్లవు!

విశాఖ - కర్నూలు సిటీ (14): ప్రతి మంగళవారం విశాఖ నుంచి కర్నూలు సిటీకి (08545), తిరుగు ప్రయాణంలో బుధవారాల్లో (08546) రైలు అందుబాటులో ఉంటుంది. దువ్వాడ, అనకాపల్లి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, వినుకొండ, మార్కాపురం, కంభం, గిద్దలూరు, దిగువమెట్ట, నంద్యాల, డోన్ స్టేషన్లలో ఆగుతుంది. 2ఏసీ, 3ఏసీ, జనరల్ కోచ్‌లు ఉంటాయి. ఈ రైళ్ల తేదీల వివరాలు వెల్లడయ్యాయి గానీ, ఏ సమయానికి బయల్దేరతాయనే వివరాలు వెల్లడించలేదు. చర్లపల్లి నుంచి తిరుపతికి ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ఇటీవల దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకొని వారంలో రెండు రోజుల చొప్పున అదనంగా ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

## శేరిలింగంపల్లి మండలం బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు గా వల్లపు మాధవరావు..



శేరిలింగంపల్లి : జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కార్యాలయం లో శేరిలింగంపల్లి నియోజక వర్గం కి చెందిన వల్లపు మాధవరావు కు శేరిలింగంపల్లి మండల బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు గా ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం ను అందజేశారు. ఆర్ కృష్ణయ్య ఈ సందర్భంగా మాట్లాడతూ సుదీర్ఘ కాలం నుండి పోరాటాలు చేసి విద్యా, వైద్యం, ఉపాధి రంగాలలో అవకాశాల కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసి మన హక్కులను సాధించుకున్న మనం ఇప్పుడు అదే స్ఫూర్తి తో రాజకీయంగా చట్ట సభలో మన జనాభాదామాషా ప్రకారము అవకాశాల కోసం సంఘటిత మై కలసికట్టుగా పనిచేయాలని తెలిపారు.



యువకుడు మాధవరావు శేరిలింగంపల్లి మండలం లో బిసి లను సమన్వయపరచి అవగాహన కల్పించి బిసి ల మధ్య ఐక్యత కోసం పనిచేయాలని తెలిపారు. అనంతరం మాధవ రావు మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన జాతీయ బి.సి సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఒంగూరు. శ్రీనివాస్ యాదవ్, భేరి రాంచందర్ యాదవ్, ఆర్.కె సాయన్న, బొమ్మ కంటి సందీప్ కుమార్, యం.డి గౌస్ ఖాన్, ఎస్ ప్రసాద్, టి శ్రీనివాస్, టి. ఏడుకొండలు, జే. రవి, జల్లే విజయ్ కుమార్, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ నూతన ఎస్ హెచ్ ఓ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేనపార్టీ శేర్లింగంపల్లి ఇంచార్జ్ మాధవరెడ్డి...



శేరిలింగంపల్లి : చందానగర్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ హెచ్ ఓ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ శేర్లింగంపల్లి ఇంచార్జ్ మాధవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో శాంతి, భద్రత కాపాడే పోలీస్ వ్యవస్థతో సానుకూల సంబంధాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాధవరెడ్డి పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖతో సమన్వయం మరింత బలోపేతం చేయనున్నట్లు ఆయన తెలియజేశారు.

## వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్..



శేరిలింగంపల్లి : మియాపూర్ డివిజన్ పరిధిలోని హై టెన్షన్ లైన్ లోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ నుండి సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వరకు నూతనంగా నిర్మాణం చేపట్టబోయే వరద నీటి కాలువ నిర్మాణ పనులు చేపట్టే పరిసర ప్రాంతాలను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... హై టెన్షన్ లైన్ లోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ నుండి సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వరకు నూతనంగా నిర్మాణం చేపట్టబోయే వరద నీటి కాలువ నిర్మాణ పనులు చేపట్టే పరిసర ప్రాంతాలను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి ఈ రోజు పరిశీలించడం జరిగినది అని, రానున్న వర్షాకాలన్నీ ద్రుష్టి లో ఉంచుకొని భవిష్యత్తులో పరిసర ప్రాంత కాలనీలు ముంపుకు గురి కాకుండా వరదనీటి కాలువ పనులను చేపట్టడం జరుగుతున్నదని,త్వరలోనే వరద నీటి కాలువ పనులను చేపట్టి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలపడం జరిగినదని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏ ఈ సంతోష్, వర్కి ఇన్స్పెక్టర్లు నవీన్, అన్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మన బతుకులు మార్చేందుకు ఉద్యమ జెండా

సరిగ్గా పాతికేండ్ల క్రితం ఉమ్మడి ఏపీలో తెలంగాణది తిండికి కూడా తన్లాడే పరిస్థితి. శోకమే తప్ప, సంతోషం ఎరుగని జీవితాలు. కూడుకు కూడా నోచుకోని కటిక దరిద్రం. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పాలకులు వచ్చారు, పోయారే తప్ప తెలంగాణ బిడ్డల స్థితిని మార్చలేదు. బతుకులు భారమై, జీవచ్ఛవంలా మారి జీవి విడవడం తప్ప మరో దిక్కులేని పరిస్థితి. సరిగ్గా పాతికేండ్ల క్రితం ఉమ్మడి ఏపీలో తెలంగాణది తిండికి కూడా తన్లాడే పరిస్థితి. శోకమే తప్ప, సంతోషం ఎరుగని జీవితాలు. కూడుకు కూడా నోచుకోని కటిక దరిద్రం. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పాలకులు వచ్చారు, పోయారే తప్ప తెలంగాణ బిడ్డల స్థితిని మార్చలేదు. బతుకులు భారమై, జీవచ్ఛవంలా మారి జీవి విడవడం తప్ప మరో దిక్కులేని పరిస్థితి. రెక్కాడినా డొక్కాడని బతుకులు. కష్టం చేసేందుకు ఒంట్లో సత్తువ ఉన్నా.. దున్నేందుకు భూములే లేని పరిస్థితి. ఉన్నంతలో ఎవుసం చేద్దామంటే నీళ్లు ఉండవు. చెమట చుక్కే పెట్టుబడి.. అప్పులు, ఆర్తనాదాలే రాబడి. చెట్టుకొకరు, పుట్టకొకరు లెక్కన వలస పక్షుల్లాంటి బతుకులు తెలంగాణ బిడ్డలవి. ఆకలిచావులు, ఆత్మహత్యలతో చరిత్రగర్భంలో తెలంగాణ కలిసిపోయే దిశగా సాగుతున్న సమయంలో తెలంగాణ గాథల్లో నుంచి, ప్రజల బాధల్లో నుంచి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పురుడుపోసుకుంది. తెలంగాణ ప్రజల దుస్థితిని చూసి చలించిపోయిన కేసీఆర్.. ఎత్తుకున్నారు. ఒకవైపు ప్రజా ఉద్యమాలు.. మరోవైపు రాజకీయ ఉద్యమం చేశారు. రాజీనామాలే అస్త్రంగా, ఉప ఎన్నికలే శస్త్రంగా చేసుకొని ముందుకుసాగారు. తెలంగాణ వద్దన్న వాళ్లతోనే 'జై తెలంగాణ' అనిపించారు. మిలియన్ మార్చ్, సాగరహారంతో తెలంగాణ కాంక్షను ఢిల్లీకి తెలిసేలా చేశారు. సకలజనుల సమ్మెతో తెలంగాణ బిడ్డల సెగ ఢిల్లీ పాలకులకు తగిలేలా చేశారు. తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి 2009 నవంబర్ 29న ఆమరణ దీక్షకు పూనుకున్నారు. ఎక్కని మెట్టు.. తొక్కని కడప లేదన్నట్టు%ా% జాతీయ పార్టీలన్నింటినీ ఏకం చేశారు. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేశారు. చాలా మంది తమ లక్ష్యాన్ని ముద్దాడాక రిలాక్స్ అయిపోతారు. ఏం చేయాలో తెలియక చేరాల్సిన గమ్యాన్ని మర్చిపోతారు. కానీ, కేసీఆర్ అలా కాదు. తెలంగాణ సిద్ధించక ముందే, మలి దశ ఉద్యమం జరుగుతున్న సమయంలోనే తెలంగాణ వస్తే పరిశ్రమలు తరలిపోతాయన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ పెద్దపెద్ద టెక్ కంపెనీల సీఈవోలతో సమావేశమై తమ పారిశ్రామిక విధానాన్ని ప్రకటించారు. విద్య, వైద్యం తదితర ముఖ్యమైన రంగాల్లో ఏ విధంగా ముందుకువెళ్లాలనే విషయమై సుదీర్ఘంగా సమాలోచనలు జరిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ఆగం కాకూడదని తన ఆలోచనలకు ఆచరణరూపం ఇవ్వాలని ఉద్యమకారుడే పాలకుడి అవతారమెత్తారు. ఎన్నో పథకాలు, పనులు చేసి, స్వరాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి పరిగెత్తించి, తెలంగాణ బిడ్డలు పాలితులే కాదు, పాలకులు కూడా అని చాటిచెప్పారు.

# రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు

సెకండ్ ఇయర్ లో 98 శాతం
ద్వితీయ సంవత్సర పరీక్షలకు
1,608 మంది విద్యార్థులు హాజరు..
1,578 మంది విద్యార్థులు ఉత్తీర్ణత
ఫస్ట్ ఇయర్ 92.40 శాతం ఫలితాలు రాక
మొదటి సంవత్సర పరీక్షలకు 1,925
మంది విద్యార్థులు హాజరు 1,779 మంది ఉత్తీర్ణత
ఫస్ట్, సెకండియర్ కలిపి 2 కళాశాలల్లో 100 శాతం రిజల్ట్
సెకండియర్ ఇయర్ లో 7 కళాశాల్లో వంద శాతం ఫలితాలు
ఫస్ట్ ఇయర్ లో 2 కళాశాల్లో హండ్రెడ్ పర్సంటేజీ
కంటే ఎంజేపీ ఫలితాలే అత్యుత్తమం
ప్రభుత్వ పరిధిలోని రెసిడెన్షియల్
కళాశాల్లోనూ ఎంజేపీదే అగ్రస్థానం
ఫలితాలపై మంత్రి సవిత హర్షం
అధ్యాపకులకు, విద్యార్థులకు మంత్రి అభినందనలు

అమరావతి : ఇంటర్ మీడియట్ ఫలితాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సెకండ్ ఇయర్ లో 98 శాతం, ఫస్ట్ ఇయర్ లో 92.40 శాతం మేర ఫలితాలు సాధించారు. రాష్ట్రంలో మిగిలిన ప్రభుత్వ జూనియర్, ఇతర రెసిడెన్షియల్ కళాశాలల కంటే ఎంజేపీ విద్యార్థులు మెరుగైన ఫలితాలతో ముందంజలో నిలిచారు. రాష్ట్ర ఫలితాల కంటే ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడం విశేషం. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఏపీ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను ఒకేసారి విడుదల చేసిన చేసిన విషయం విధితమే. ఈ ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలలు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యుత్తమ రిజల్ట్స్ సాధించాయి. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 18 ఎంజేపీ కళాశాలలకు విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 1,608 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 1,578 మంది ఉత్తీర్ణులయ్యారు. 30 మంది మాత్రమే ఫెయిలయ్యారు. ఇంటర్ సెకండియర్ లో ఉత్తీర్ణత శాతం 98 శాతంగా నమోదయ్యింది. సెకండ్ ఇయర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు గాను బి. దివాకర్ అనే విద్యార్థి 984 మార్కులు, బైపీసీలో కె.కవితాభాయి 982 మార్కులు సాధించారు. మొదటి సంవత్సర పరీక్షలకు 1,925 మంది హాజరుకాగా, వారిలో 1,779 మంది ఉత్తీర్ణులయ్యారు. 146 మంది ఫెయిల్ కాగా, మొదటి సంవత్సర పరీక్షల్లో 92.40 శాతం మేర ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మార్కులకు గానూ ఎం.మనోజ్ కు 463 మార్కులు రాగా, బైపీసీలో 440 మార్కులకు జి.మేఘన, జి.దస్తగిరి, సీహెచ్ రాణి 435 మార్కులు సాధించారు.



### 2 కళాశాలల్లో 100 శాతం రిజల్ట్

ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి రెండు ఎంజేపీ బీసీ జూనియర్ కళాశాలు వంద శాతం ఫలితాలు రాబట్టాయి. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) ఎంజేపీ కళాశాలలకు చెందిన విద్యార్థులంతా ఫస్ట్, సెకండ్ ఇంటర్ లో వంద శాతం మేర ఉత్తీర్ణులయ్యారు.

### ఇంటర్ సెకండ్ లో 7 కళాశాలలో వంద శాతం రిజల్ట్

ఇంటర్ సెకండ్ ఇయర్ లో 18 కళాశాలలకు గాను 7 కళాశాలల్లో వంద శాతం మేర ఫలితాలు వచ్చాయి. ఇంటర్ సెకండియర్ పరీక్షలకు హాజరైన కోట(బాలురు), గుడిబండ(బాలికలు), బేతమచర్ల(బాలురు), నెరవాడ(బాలికలు), సోడం(బాలురు), దొరవారిసత్రం(బాలురు), నెల్లిమర్ల(బాలికలు)కు చెందిన ఎంజేపీ జూనియర్ కళాశాలల విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు.

### ఫస్ట్ ఇంటర్ లో 2 కళాశాలల్లో వంద శాతం ఫలితాలు

ఫస్ట్ ఇంటర్ లో రెండు ఎంజేపీ కళాశాల విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు హాజరైన శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు.

### రాష్ట్ర సగటు ఫలితాలు కంటే అత్యుత్తమం

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే... ఫస్ట్ ఇంటర్ లో 70 శాతం ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాలు 92.40 శాతం మేర ఫలితాలు సాధించాయి. ఇంటర్ సెకండియర్ లో రాష్ట్ర వ్యాప్తంగా 83 శాతం మేర ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాల విద్యార్థులు 98 శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం.

### ఎంజేపీ బీసీ విద్యార్థుల సత్తా...

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, ఏపీఆర్జేసీ, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాలు పరిశీలిస్తే...ఎంజేపీ బీసీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. సెకండ్ ఇంటర్ లో ఎంజేపీ బీసీ కళాశాలలు 98 శాతం మేర ఫలితాలతో అగ్రస్థానంలో నిలిచాయి. ఏపీఆర్జేసీ 96 శాతం, సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ కళాశాలు 94 శాతంతో రెండు మూడు స్థానాల్లో నిలిచాయి. ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ 91 శాతం, కేజీబీవీలు 84 శాతం, మోడల్ స్కూళ్లు 82 శాతం, ప్రభుత్వ కళాశాలలు 69 శాతంతో తరువాత స్థానాల్లో నిలిచాయి.

### మంత్రి సవిత అభినందనలు

ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఎంజేపీ బీసీ కళాశాలు ఫలితాలు సాధించాయన్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) ఎంజేపీ కళాశాలు వంద శాతం ఫలితాలు సాధించాయన్నారు. ఇంటర్ సెకండియర్ లో 7 కళాశాలలు, ఫస్ట్ ఇయర్ లో 2 కళాశాలల విద్యార్థులు వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థుల విద్యకు ఎంతో ప్రాధాన్యమిస్తోందని, సీఎం చంద్రబాబు ఆశయాలు నెరవేర్చేలా ఇంటర్ లో ఫలితాలు రాబట్టినందుకు ఆమె ఆనందం వ్యక్తంచేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో విశేష కృషి చేసిన ఎంజేపీ బీసీ అధ్యాపకులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి, విద్యార్థులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు.

## భారాస పార్టీనే తెలంగాణకు ఎల్లప్పుడూ రక్ష - రవీందర్ యాదవ్

గులాబీ జెండే.. తెలంగాణకు అండ
రజతోత్సవ సభను విజయవంతం చేయండి
ఈ నెల 27న వరంగల్ లో పెద్ద ఎత్తున సభ
విద్యార్థులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపు
శేరిలింగంపల్లి బీఆర్ఎస్వీ పోస్టర్ ను
విడుదల చేసిన రవీందర్ యాదవ్
కేసీఆర్ పోరాట స్ఫూర్తితో
విద్యార్థులు ముందుండి కొట్లాడారు
తెలంగాణను అభివృద్ధి చేసన ఘనత కేసీఆర్




శేరిలింగంపల్లి : భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని భారాస సీనియర్ లీడర్, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో శేరిలింగంపల్లి నుంచి తరలి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో శేరిలింగంపల్లికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. శనివారం తన కార్యాలయంలో బీఆర్ఎస్వీ శేరిలింగంపల్లి నియోజవర్గంకు సంబంధించి విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ను వారితో కలిసి రవీందర్ యాదవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు కొండంత అండ గులాబీ జెండా అని తెలిపారు. ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తి వద్ద పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు విద్యార్థులు కూడా భారీ సంఖ్యలో తరలి రావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించారన్నారు. భారాస అధినేత కేసీఆర్ చేపట్టిన నిరాహారా దీక్ష స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమిస్తే పోరాటం మరో స్థాయికి చేరుకుందున్నారు. నాడు ఇద్దరు ఎంపీలతో కేసీఆర్ తెలంగాణ సాధించుకు వచ్చారని కొనియాడారు. కొత్తగా ఏర్పాటు అయిన తెలంగాణ ఆగం కాకుండా కేసీఆర్ నిరంతరం శ్రమించారని చెప్పారు. తెలంగాణను అభివృద్ధి చేసిన చరిత్ర కేసీఆర్ దేనని, దాన్ని పాడు చేసే ఆలోచనతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రజతోత్సవ సభను శేరిలింగంపల్లిలోని ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున తరలి రావాలని ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్ తో బి ఆర్ ఎస్ యువజన నాయకులు గణేష్ రెడ్డి విద్యార్థి నాయకులు రాజు యాములవలస, మియాపూర్ రాజు, ముజీబ్ ,కోటి, రమణ ,రోహిత్, జస్వంత్ ,తాతాజీ, భార్గవ్ పాటుగా పలువురు బీఆర్ఎస్వీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర చీరల దొంగల ముఠా అరెస్టు...

### సీసీ కెమెర రికార్డు ద్వారా చీరల దొంగలను పట్టుకున్న మియాపూర్ పోలీసులు



మియాపూర్ : మియాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అంతర్ రాష్ట్ర చీరల దొంగల ముఠాను పట్టుకున్నారు విషయంలోకి వెళితే శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక చీరల షాపులో దొంగతనం జరిగినట్టు షాపు యజమాని ద్వారా ఫిర్యాదుని అందుకున్న మియాపూర్ పోలీసులు యజమాని ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీస్ సిబ్బంది షాప్ కు వెళ్లి సీసీ కెమెరాలు రికార్డ్ అయిన వీడియోల ద్వారా దొంగలను గుర్తించి దొంగలు వాడుతున్న ఇన్నోవా కార్ని ట్రేస్ చేసి దొంగలను పట్టుకునీ విచారించగా వీరంతా ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా కు సంబంధించిన అంతరాష్ట్ర దొంగల ముఠా అని తెలిసింది వీళ్లలో ఎవరు కూడా ఒకరోజు రెండు రోజులు అవసర నిమిత్తనికి దొంగతనం చేసేవాళ్లు కాదు అని దొంగతనమే కులవృత్తిగా చేసే ముఠా అని తెలిపారు వీళ్ళ ముఠాలో దాదాపు 150, మంది వరకు ఇదే వృత్తిగా చేస్తున్నారని వీళు ఎక్కడైతే దొంగతనం చెయ్యాలి అని అనుకుంటారో అక్కడ ముందుగానే రెక్కీ చేసి ఎక్కువగా రద్దీ లేని దుకాణాలను, సిబ్బంది తక్కువగా ఉండే దుకాణాలను ఎంచుకొని ఒక టీం గా కలిసి వీళ్ళు ఎంచుకున్న దుకాణంలోకి వెళ్లి దుకాణ యాజమానిని పనిచేసే సేల్స్ సిబ్బందిని మాటల్లో పెట్టి ఖరీదైన చీరలను దొంగిలించి బయట ఏదో ఒక రేట్ కి అమ్మేస్తారు, వీళ్ళు ఎక్కడికి వెళ్లినా ప్రయాణానికి కారులే వాడుతారు వాటికి వేరువేరు నెంబర్ ప్లేట్లను మారుస్తూ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, రాష్ట్రంలో దొంగతనం చేస్తుంటారు, వీరిలో కట్ట యశోద, ఇదే వృత్తిగా 40, ఏళ్ల నుండి అంటే 1985, నుండి దొంగతనాలు చేస్తుంది తనపై 14, కేసులు ఉన్నాయి, సదుపతి వెంకటేశ్వరమ్మ, 2018 నుండి దొంగతనాలు చేస్తుంది తనపై 10, కేసులు ఉన్నాయి, దేవరకొండ సుభాషిణి, 1995, నుండి దొంగతనాలు చేస్తుంది, తనపై 7, కేసులు ఉన్నాయి, కంప రమణ, రమణక్క, 1995, నుండి దొంగతనాలు చేస్తుంది తనపై 3, కేసులు ఉన్నాయి, కనుమూరి వెంకటేశ్వర రావు, 2021, నుండి దొంగతనాలు చేస్తుంది అతనిపై 5, కేసులు ఉన్నాయి, సర్దుపాటి తిరుపతమ్మ. ఉసురుగంటి వెంకటేశ్వర్లు, ఈ ఏడుగురిపై రికార్డులో ఉన్న కేసులు మాత్రమే ఇవి పోలీసుల రికార్డులో లేని దొంగతనాలు ఎన్ని ఉన్నాయో



అని , మియాపూర్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ కుమార్, తెలిపారు ఇలాంటి దొంగల పట్ల షాప్ యాజమాన్లు సేల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కేసును చేదించి దొంగలను అరెస్టు చేసిన మియాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, క్రాంతి కుమార్, ఎస్ హెచ్ ఓ, జీ రమేష్ నాయుడు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ , కే మల్సూర్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ప్రేమ్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్, సుభాష్ చంద్రబోస్, పుల్యా నాయక్, పూర్ణచందర్, సాయి కృష్ణ, స్వప్న, డబ్ల్యూ పిఎస్, కీ డాక్టర్, వినీత్, జి, ఐపీఎస్, మాదాపూర్ జోన్ డిసిపి, అభినందించారు..

